ANDHRA BHOOMI Phone: Editorial — 74083
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244
Reg. N. 309
ఉదయం **
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పబ్లిషర్లు	పోస్టు	విదేశం
	రూ.	రూ.	రూ.
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరాశాస్త్రి

111363
File Copy
Dep Information
Public Relations, Hyd

ఆంధ్రభూమి పకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ,, 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్లు } సెం.మీ. 4-00 (సర్‌చార్జి అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

నంపుటి 7 : సంచిక 286 * సికిందరాబాద్ 24-7-1967 సోమవారం * 4 పేజీలు : 10 పైసలు

మధ్యప్రదేశ్‌లో మధ్యాంతరఎన్నికలనిర్వహణ దాదాపు ఖాయం

మిశ్రా ప్రతిపాదనను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు, కేంద్ర ప్రభుత్వమూసమ్మతించినసూచన

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ, యు.ఎన్.ఐ)

మధ్యప్రదేశ్ అసెంబ్లీని వెంటనే రద్దుచేసి మధ్యాంతర ఎన్నికలు జరపాలనే ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా సూచనను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు, కేంద్రప్రభుత్వము కూడా ఆమోదించటం దాదాపు ఖాయమని నేడు స్పష్టమైనది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హోమ్ మంత్రి శ్రీ చవాన్-ముగ్గురు-నేటి రాత్రి 40 నిముషాలసేపు చర్చలు జరిపిన అనంతరం శ్రీ మిశ్రా సూచనను అంగీకరించడం ఖాయమని తెలిసింది.

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు రేపు సమావేశమవుతుందని ఆ చర్చలు కాగానే ప్రకటించారు.

నాయకుల సూచనపై శ్రీ మిశ్రా తమ తిరుగు ప్రయాణాన్ని హఠాత్తుగా వాయిదా వేసుకున్నారు. ఆయన అసలు రేపు ఉదయం భోపాల్ వెళ్ళవలసి ఉన్నది.

రాజీనామాకు మిశ్రా సంసిద్ధత

పార్టీనుండి విడిపోయిన సభ్యులు తిరిగి పార్టీలోచేరే అవకాశం ఉంటే ముఖ్యమంత్రి పదవినుండి తొలగుతూ వైదొలగుతానని ప్రధానికీ, కాంగ్రెస్ అధ్యక్షునికీ శ్రీ మిశ్రా నేటి ఉదయం తెలిపారు.

పార్టీనుండి వైదొలగిన వర్గ నాయకులకు ఈ విషయాన్ని తెలపవలసిందిగా కూడా ప్రధానిని శ్రీ మిశ్రా కోరారు. వారు తమకు వచ్చిన నాయకుని ఎన్నుకొనవచ్చు. ఆ ఎన్నికలో మళ్ళీ తానే దోచేస్తానన్నే భయం కూడా అవసరం లేదనీ, అసలు ఎన్నికలోనైన భోపాల్ లోకూడా ఉండననీ శ్రీ మిశ్రా వాగ్దానం చేసారు

రేపుఉదయమే తాను భోపాల్ తిరిగి వెళ్ళిపోతున్నాననీ, ఆలోగానే తన కర్తవ్యాన్ని గురించి ఆదేశాలేమైనా ఉంటే ఇవ్వవలసినదనీ పేర్కొంటూ ప్రధానికీ కాంగ్రెస్ అధ్యక్షునికీ, హోమ్ మంత్రికీ శ్రీ మిశ్రా నేటి మధ్యాహ్నం లేఖలో వ్రాశారు.

శ్రీ మిశ్రా సూచనను అంగీకరించాలని వారు నిర్ణయించడానికి బహుశా ఆ లేఖే కారణమై ఉండవచ్చు.

నాయకత్వంతోటే తప్ప పార్టీలో తన కెట్టి విరోధాలు లేవని కాంగ్రెస్ నుండి వైదొలగిన అసెంబ్లీ సభ్యులు చెప్పారనే వార్తను పురస్కరించుకొని శ్రీ మిశ్రా తమ అభిప్రాయాలను వాయిదాలకు తెలిపారు.

"కాంగ్రెస్‌లో తిరిగి ప్రవేశించేది లేదు."

అయితే తిరిగి తాము కాంగ్రెస్‌లో ప్రవేశించేదిలేదని తిరుగుబాటువర్గీయులు ముగ్గురు ప్రధానికి తెలిపారు.

సమయం మించి పోయినాక శ్రీ మిశ్రాకు రాజీనామా సంకల్పం కలిగినదనీ, ఇక ఇప్పుడు దానివల్ల ప్రయోజనంలేదనీ, పార్టీనుండి వైదొలగిన 36 మందీ ఇప్పటికీ సంయుక్త విధాయక దళంతో పూర్తిగాకలసి పోయారనీ శ్రీ గోవింద్ నారాయణ్ సింగ్ అనే ఒక నాయకుడు బహిరంగంగానే చెప్పారు. అదేవిషయాన్నిస్పష్టంచేస్తూ ఆ ముగ్గురు నాయకులు నేడు ఒక పత్రికాప్రకటన జారీచేసారు.

"ప్రజాస్వామిక విరుద్ధం"

మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలను వెంటనే ఏర్పాటుచేసి సభ్యుల విశ్వాస ప్రకటన పొందవలసినదిగా ముఖ్యమంత్రిని ఆదేశించాలని ఇచట జరిగిన బహిరంగసభలో ప్రముఖ ప్రతిపక్షనాయకులు విజ్ఞప్తిచేసారు.

అసెంబ్లీ రద్దుచేయడంద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశం ప్రతిపక్షాలకు లేకుండా చేయడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమని ఆ సభలో ప్రసంగించిన జనసంఘ్, స్వతంత్ర, పి.యస్.పి, ఎస్.ఎస్.పి. నాయకులు పేర్కొనగింపారు.

కేంద్ర లో సంప్రతింపముఖ్యులు త్రిసభ్యులపై అసెంబ్లీ సమావేశాలను గవర్నర్ రద్దు చేయడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని విమర్శిస్తూ ఆ సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

అంతర్యుద్ధం సంభవించే ప్రమాదం పర్యవసానంగా శ్రీ నాథ్ పాయ్ (పి.యస్.పి) పేర్కొన్నారు

ప్రజాస్వామిక సూత్రాల ప్రకారం కర్తవ్యనిర్వహణలో కేంద్రం విఫలమైనదని శ్రీ మధులిమాయే విమర్శించారు.

సభకు శ్రీ కృష్ణసిలానీ అధ్యక్షత వహించారు.

ప్రధానితో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ తిరుగుబాటు నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జూలై 23

మధ్యప్రదేశ్‌లో మధ్యాంతర ఎన్నికల విషయమై నేటి మధ్యాహ్నంవరకు తుది నిర్ణయమేమీ జరగలేదు.

తిరుగుబాటు కాంగ్రెసువాదుల తరపున కొందరు నిన్న రాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని చర్చలు జరిపారు.

ఈ రోజు ప్రధానిని గాని, హోమ్ మంత్రిని గాని కలుసుకోలేదని వారి స్థితి సంతృప్తికరంగా ఉన్నదని కేంద్ర సమాచార శోధన విభాగ (సి.బి.ఐ) డైరెక్టర్ శ్రీ డి.పి. కోహిలీ అన్నారు

సి. బి. ఐ. గణాంకాల ఆధారంతో ఆయన యీ విధంగా చెప్పారు.

ఈ పరిస్థితి ప్రజల సచ్ఛీలమే కారణమని ఆయన అన్నారు గత నాలుగు సంవత్సరాలలోను సి. బి. ఐ. కృషిని ఆయన వివరించారు. చిట్ ఫండ్ కంపెనీలలో అక్రమాలు, రెవెన్యూ లోయలలో బందోబస్తుల్లో లోపాలపై సి.బి.ఐ. సమగ్ర దర్యాప్తు జరుపుతున్నదని ఆయన వెల్లడించారు

చిట్ ఫండ్ కంపెనీలు అక్రమ పద్ధతులలో పని చేసేట్టు చూడడానికి, చిట్ ఫండ్ కంపెనీలపై ప్రభుత్వ అజమాయిషీకి కొన్ని సిఫార్సులను రూపొందించినట్టు ఆయన చెప్పారు చిట్ ఫండ్‌లోని లోపాల ఫలితంగా అమాయకప్రజలు 60 శాతం వరకు తమ సొమ్మును పోగొట్టుకుంటున్నారని ఆయన తెప్పారు.

చిట్‌ఫండ్ సంస్థలపై ప్రభుత్వ అజమాయిషీ

సిఫార్సులను రూపొందిస్తున్నట్టు సి.బి.ఐ డైరెక్టర్ వెల్లడి

న్యూఢిల్లీ జూలై 23 (పి.టి.ఐ)

మన దేశంలో కేరాలు ఇతర దేశాలలో పలె పెరగడంలేదని పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని కేంద్ర సోదరశోధన విభాగ (సి.బి.ఐ) డైరెక్టర్ శ్రీ డి.పి. కోహిలీ అన్నారు

సి. బి. ఐ. గణాంకాల ఆధారంతో ఆయన యీ విధంగా తెప్పారు.

ఈ పరిస్థితి ప్రజల సచ్ఛీలమే కారణమని ఆయన అన్నారు గత నాలుగు సంవత్సరాలలోను సి. బి. ఐ. కృషిని ఆయన వివరించారు. చిట్ ఫండ్ కంపెనీలలో అక్రమాలు, రెవెన్యూ లోయలలో బందోబస్తుల్లో లోపాలపై సి.బి.ఐ. సమగ్ర దర్యాప్తు జరుపుతున్నదని ఆయన వెల్లడించారు

చిట్ ఫండ్ కంపెనీలు అక్రమ పద్ధతులలో పని చేసేట్టు చూడడానికి, చిట్ ఫండ్ కంపెనీలపై ప్రభుత్వ అజమాయిషీకి కొన్ని సిఫార్సులను రూపొందించినట్టు ఆయన చెప్పారు చిట్ ఫండ్‌లోని లోపాల ఫలితంగా అమాయకప్రజలు 60 శాతం వరకు తమ సొమ్మును పోగొట్టుకుంటున్నారని ఆయన తెప్పారు.

నేడే లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ)

ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి రేపు ఫైనాన్స్ బిల్లు ప్రవేశపెట్టి నప్పుడు బడ్జెట్ ప్రతిపాదనలో కొన్ని మార్పులు చేయదలచినట్టు తెలియవచ్చింది

అల్యూమినియం, బోల్టు మొదలైన వాటిపై ఎక్సైజ్ సుంకం తగ్గవచ్చు. బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ఆయన ఈ విషయాన్ని సూచన ప్రాయంగా తెలియజేశారుకూడా.

ఫైనాన్స్ బిల్లుపై లోక్‌సభలో మూడురోజులపాటు చర్చించిన తర్వాత మంగళవారం రాజ్యసభ పరిశీలిస్తుంది.

మావో బ్యాడ్జీలపై నిషేధాన్ని వెంటనే తొలగించాలట

నేపాల్‌కు చైనా బెదరింపు

భాట్మాండు, జూలై 23 (యు.ఎన్.ఐ, పి.టి.ఐ)

మావో బ్యాడ్జీలను ధరించడంపైన చైనా గ్రంథాలపైన విధించిన నిషేధాన్ని వెంటనే తొలగించాలని నేపాల్‌ను చైనా బెదరించింది.

పై విషయాన్ని పెకింగ్ రేడియో తెలిపింది.

ఈ నెల ఒకటవ తేదీన జరిగిన చైనా వ్యతిరేక ప్రదర్శనకు నేపాల్ ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్నదనే చైనా ఆరోపణను నేపాల్ ప్రభుత్వం మరోసారి ఖండించినట్టుఅధికారికంగా తెలుస్తున్నది.

నగరంలో పల్లపు ప్రాంతాలు జలమయం

భారీ వర్షాలవల్ల ఇల్లుకూలి యువకుని మృతి: 400 మంది గుడిసెవాసులకు నిరాశ్రయం

హైదరాబాద్, జూలై 23 (పి.టి.ఐ)

నగరంలోనిన్నటి నుండిఇప్పటివరకు 8.5 అంగుళాల వర్షం కురిసినట్టు ఇక్కడ వాతావరణసూచన కార్యాలయం ప్రకటించింది.రానున్న 24 గంటలలో భారీ వర్షంపడే అవకాశం ఉన్నట్టుప్రకటనలో పేర్కొన్నది.

వర్షాలవల్ల నేడు తెల్లవారుఝామున సైఫాబాద్ ప్రాంతంలో ఒక ఇల్లుకూలిపోయింది. అందులో నివసిస్తున్నకుటుంబానికి చెందిన 18 యేళ్ళ యువకుడు మృతి చెందాడు. మరి ముగ్గురు గాయపడ్డారు. నగరంలోని పల్లపుప్రాంతాలు జలమయమయ్యాయి

పల్లపుప్రాంతాలలోని గుడిసెలు, ఇళ్ళు వర్షపునీటితో మునిగిపోయినవి. పాత నగరంలో పెక్కు ఇళ్ళు కూలిపోయినవి. పడిపోయిన ఇళ్ళ చిక్కుపడినఆరుగురినిఅగ్నిమాపకదళంనిబ్బంది రక్షించారు. ఇంటి నగరాలలోనిపెక్కుప్రాంతాలల్లో ఇళ్ళలోప్రవహించి గోడలు పడిపోయినవి. వీధులు వర్షపు నీటితో నిండి ఉన్న కారణాన వివిధవాహనాల రాకపోకలకు అంతరాయ మేర్పడింది.

నిన్నటినుండి కురుస్తున్న వర్షాలవల్ల ఉస్మాన్‌సాగర్, హిమాయతీ సాగర్‌ల నీటిమట్టం 110 000 క్యూసెక్కులకు పెరిగింది.

హుస్సేన్‌సాగర్ పరిసరాలలోని పల్లపుప్రాంతాలుజలమయమయ్యాయి. ముఖ్యంగా రాజభవన్ సమీపంలోని పల్లపు ప్రాంతాలలో నిలచిపోయిన వర్షపునీటిని హుస్సేన్‌సాగర్‌కు మళ్ళించడానికై రోడ్డుకుగండికొట్టారు.

వ్యవసాయశాఖ కార్యాలయంలోకి వర్షపునీరు రావడంవల్ల రికార్డులు దెబ్బతిన్నట్టు వ్యవసాయశాఖాధికారి ఒకరు తెప్పారు. వివిధ పల్లపు ప్రాంతాలలో నివసిస్తున్న కుటుంబాలవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పెక్కు జిల్లాలలో, ప్రభుత్వ కార్యాలయాలలోకి వచ్చినసీటిని పంపులతో తోడిపోసారు.

వర్షాలపల్ల విమానాశ్రయాలకు లంతరాయ మేర్పడలేదని ఢిల్లీనుండి మద్రాసు బయలుదేరిన "కారవెల్" విమానం నిర్ణీత వేళకు గమ్యస్థానానికి చేరినట్టు వార్త అందింది.

బాదర్ ఘాట్, హిమాయత్‌నగర్ ప్రాంతాలలో సుమారు 800 లకు పైగా బట్టుకొనిపోయాయి. ఈ ప్రాంతాలలోని సాలుగువందలమంది గుడిసెల వాసులు నిరాశ్రయులైనారు. 18 ఇళ్ళు కూలిపోయాయి. చంచల్‌గూడా, పురానాపూల్, పటేల్ మార్కెట్, యాకుత్‌పురాలోని నివాస ప్రాంతాలు నీటితో నిండిపోయాయని ఎ. యన్. యస్. విలేకరి తెలుపుతున్నారు.

సాంపల్లి రైల్వేస్టేషన్ అవరణ జలమయమయింది. పంజగుట్ట సోమాజీగూడా, బజార్ ఘాట్, అమీర్‌పేట, యెల్లారెడ్డిగూడా, ప్రేమ్‌నగర్ మున్సిపల్ ఆఫీసు, మలక్‌పేటలోని శంకర్‌నగర్, రిసాలాబజ్జీల్లా, శంకర్ బాగ్ సీతారామబాగ్, ఇస్సామియా బజార్, గోషామహాల్, ఘాన్సీబజార్, చంచల్‌గూడా ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచినట్టున్నా ఈ కారణాన కొన్ని ఇళ్లు, గుడిసెలలోకి నీరువచ్చినట్టున్నా, కొన్ని గుడిసెలు కూలిపోయినట్టున్నా అవి లేకరి తెలియచేస్తున్నారు.

ఆరుఅడుగుల రూపాయిల ఖర్చుతో కొత్తగా నిర్మించిన నగరమున్సిపల్ కార్పొరేషన్ సికిందరాబాదు డివిజనల్ కార్యాలయ భవనాలు వర్షాలవల్ల చెమ్మగిల్లి కురుస్తున్నట్టు ఆంధ్రభూమి ప్రతినిధి తెలుపుతున్నారు. పైఅంతస్తులోని కొన్ని గదులుబాగా కురుస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.సికిందరాబాద్‌కు చెందిన పెక్కుమంది కౌన్సిలర్లు కార్పొరేషన్ డివిజనల్ కార్యాలయభవనాల పైఅంతస్తుకువెళ్ళి వాసపల్ల కురుస్తున్న గదుల పరిస్థితిని పరిశీలించారు.

నగర మేయర్ వీర్ అక్బర్ అలీ నాస్రీ, కార్పొరేషన్ స్థాయీ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. రాజలింగయ్య, ముని పల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ బి.యం. రాజు, మాజీ మేయర్, శాసనసభ్యులు శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి, వర్షాలవల్ల జలమయమైన వివిధ ప్రాంతాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

వర్షాలవల్ల బాధలకులోనైన వారికి కావలసిన సహాయం అందజేయడానికి అధికారులు సత్వర చర్యలు గైకొంటున్నారు.

తెలంగాణాలో భారీ వర్షాలుపడే సూచన

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ)

రాబోవు 24 గంటలలో తెలంగాణాలో భారీ వర్షాలు పడే అవకాశమున్నది. కోస్తాప్రాంతాలలో చెదురుమదురుగా వర్షాలుకురుస్తాయని వాతావరణ సూచన కార్యాలయంనుండి ఒక ప్రకటన వెలువడింది.

టర్కీలో భూకంపం వల్ల వందలాది మంది దుర్మరణం

ఇస్తాన్‌బుల్, జూలై 23 (రాయిటర్)

టర్కీలో నిన్న, నేడు భూమి రెండు సార్లు కంపించి అనేక భవనాలు నేలమట్టం కావడంతో వందలాది మంది మరణించినట్టు వార్తలందాయి

ఇక్కడకు 150 మైళ్ళలో గల అదాన్ అజారీ నగరంలో నేటి తెల్లవారుఝామున భూమి రెండవసారి కంపించినది. 22 నిముషాల నేపు భూమి తీవ్రంగా కంపించడంతో నగరంలో పెక్కు భవనాలు నేలమట్టమైపోయాయి.

ఇస్తాన్‌బుల్‌లో కూడా నేడు భూమి కంపించినది.

పశ్చిమ టర్కీలోని పలు పట్టణాల నుండి కూడాభూమి కంపించినట్టు, భవనాలు కూలిపోయినట్టు వార్తలందుతున్నాయి. శిథిలాల క్రింద కూరుకుపోయిన వారిని బయటకు తీయడానికి సైనికులు పోలీసులు అగ్నిమాపక దళాలు నిర్విరామంగా కృషి చేస్తున్నాయి.

అదాన అజారీలోని అనుబంధములన్నీ పతనగ్రామములతోనిండిపోవడంతో, మిగిలిన వారికి ఆసుపత్రుల ఉద్యానాలలోచికిత్స చేస్తున్నారు

అదాన అజారీలోని సెంట్రల్ టెలిఫోన్స్ భవనంకూడా సమూలంగా కూలిపోవడంతో టెలికమ్యూనికేషన్ సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.

పశ్చిమటర్కీలోని పలుప్రాంతాలలో సంభవించిన యీ ప్రమాదంలో అనేక వందలమంది మరణించి ఉంటారని కొన్ని కోట్ల విలువగల ఆస్తినష్టమైఉంటుందని అధికారులు అంటున్నారు.

ఇజెగోల్, హెండెక్, డుంబెక్ పట్టణాలలో కూడా భూకంపం సంభవించి నష్టం సంభవించినట్టు వార్తలందాయి.

గత 12 గంటల కాలంలో 27పర్యాయాలు భూమి కంపించినట్టు ఇస్తాన్‌బుల్‌లోని భూకంప గమనిక కేంద్రం అధికారులు నేడు ప్రకటించారు.

శనివారం రాత్రి మొదలు పశ్చిమ టర్కీలో సంభవించిన భూకంప పరంపర వల్ల మరణించినవారిసంఖ్య 100కిమించి ఉండకోడదని అధికారుల అభిప్రాయం (భూకంపం సంభవించి వెయ్యిమందికి పైగా మృతి చెందినట్టు గతరాత్రి తొలి వార్తలు తెలియ చేసాయి.)

ప్రధానికి తెలియపరచిన తొలి అంచనాల ప్రకారం, 70 మంది చనిపోయినట్టు పేర్కొన్నారు.

భూకంపంవల్ల నష్టపడిన ప్రాంతాలకు ప్రభుత్వం సమస్త సహాయం అందించగలదని ప్రధాని సులేమాన్ దెమిరెల్ హామీ ఇచ్చారు.

అదృశ్య కిరణాలద్వారా రహస్య సంభాషణ

న్యూయార్క్, జూలై 23

అదృశ్యకాంతినిప్రసరింపజేయటం ద్వారా ధ్వనిని ప్రసారం చేసే ఒక "పిస్టల్"ని అమెరికాలో పరీక్షిస్తున్నారు ఈ పద్ధతివల్ల కొద్దిపాటి దూరాలకు మాటలను ప్రసారంచేయగల అవకాశం కనపడుతున్నది.

సందేశం పంపే వ్యక్తి తన చేతిలోని మైక్రోఫోను ద్వారా మాట్లాడతాడు. అట్లా మాట్లాడేటప్పుడు ఆ వ్యక్తి పిస్టలు ఆకారంలో ఉండే ఒక ట్రాన్స్‌మిటర్‌ని చేతిలో ఉంచుకొని దూరంలో ఉన్న రసీవింగు యంత్రానికేసి చూపుతాడు.

ఈ యంత్రం ధ్వనిని ఇన్ఫ్రారెడ్ కాంతిగా మార్చుతుంది. ఈ కాంతి కంటికి కనిపించదు. ఈ "పిస్టల్" అనే ట్రాన్స్‌మిటరు కూడా ఒక చిన్న లేజర్ బిందులో నుండి వచ్చే కాంతి ఇతర కాంతి కిరణాలవలెగాక పెన్సిలు ప్రమాణంలో ఉండే సన్నని కిరణంగా ప్రసారమవుతుంది. అయితే ఈ సన్నని కిరణం ప్రక్కలకు విస్తరిల్లకుండా సుదూరానికి కూడాపయనిస్తుంది.

సందేశం అందుకోవడానికి ఈ కిరణం-సక్రమంగా గురిపెట్టినట్లయితే-ఒక వలయాకారపు కటకంపై పడుతుంది. ఈ కటకపు పొరపు మరొక యంత్రంపై పడి వెంటనే ధ్వనిగా మారిపోతుంది. తిరువాత ఈ ధ్వనిని లౌడ్‌స్పీకర్‌తో గానీ ఇయర్ ఫోన్‌తో గానీ పెద్దది చేస్తారు.

ఆవిధంగా ఈ లేఖరి 'పిస్టల్' అదృశ్య కాంతిద్వారా మాటలను షూట్ చేస్తుంది.

వాతావరణం బాగా ఉన్నట్లయితే కమచుపుమేర దూరం వరకూ ఈపాథనంద్వారా మాట్లాడుకోవచ్చు. ఈ కిరణం పొగమంచు వర్షంగుండా కూడా దూసుకుపోగలదు. అయితే వాతావరణ పరిస్థితిగా బాగాలేకపోతేయితే ఇది కొన్ని వేల అడుగులు మాత్రమే ప్రసారం అవుతుంది

అమెరికా సైన్యానికి దీనిపై ఈ పరిశోధనాన్ని ఎత్తు ప్రదేశాలనుంచి ఆరుమైళ్ళ దూరం వరకు పరీక్షిస్తున్నారు.

పాకిస్తానీ గూఢచారికి సహాయంచేస్తున్న భారతీయుని అరెస్టు

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ)

పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయానికి చెందిన ఒక గుమాస్తా పోలీసు అదుపు సాగిస్తున్న గూఢచారి చర్యలను గురించి ప్రభుత్వానికి మరికొన్ని విషయాలు తెలియవచ్చినవి. ఈ వ్యక్తికి సహాయంచేస్తున్న ఒక భారతీయుని అరెస్టుచేయడం జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

పశ్చిమాసియాసమస్యపై ఉథాంట్‌తో భారత ప్రతినిధి చర్చలు

ఐక్యరాజ్యసమితి జూలై 23 (పి.టి.ఐ)

భారత రాయబారి శ్రీ పార్థసారథి నిన్న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకొని పశ్చిమాసియా పరిస్థితి గురించి చర్చించారు.

నాగార్జునసాగర్ సత్వర నిర్మాణం

ప్రధాని ఇందిరాగాంధీకి శ్రీ వావిలాల విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 23

నాగార్జున సాగర్ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణానికిమహారాష్ట్ర, మైసూర్ రాష్ట్రాలు అవరోధాలు కల్పించకుండా చూడవలసిందిగా కాపన పత్యక్షు శ్రీవావిలాలగోపాలకృష్ణయ్య ప్రధానికి విజ్ఞప్తి చేసారు.

అనకట్టపై గేట్ల నునిర్మించి ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేయాలని శ్రీ గోపాల కృష్ణయ్య, ప్రధానికి వ్రాసిన లేఖలో సూచించారు.

వేతనాల స్తంభనకు సమగ్ర పథకం పై కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ)

ప్రభుత్వ రంగంలోను ప్రైవేటు రంగంలోను దరలు-వేతనాలకు సంబంధించిన పరిస్థితిని క్రమబద్ధంగా చేయడానికి ఉద్దేశించిన చర్యలతో సహా, ధరల స్థిరీకరణ సాధించే నిమిత్తం ఒక సమగ్రపథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ పథకం క్రింద ఉద్దేశిస్తున్న చర్యలలో, ప్రభుత్వ ప్రైవేటురంగాలలోని ఉద్యోగులకు 1968 మార్చి నెలాఖరు వరకు కరువుభత్యం, ఇతర అలవెన్సుల హెచ్చింపును నిలుపుచేయడమన్నది ఒకటి. ఈ నిషేధాన్ని వేతనాల స్థిరీకరణకు కూడా వర్తింపచేయడమా అనేఅంశం ఇప్పటికి పరిశీలనలోఉన్నట్టు తెలుస్తున్నది

అదికారుల స్థాయిలో ఈ పథకాన్ని రూపొందించడం దాదాపు పూర్తి కావస్తున్నది మంత్రివర్గం ఆమోదించిన తర్వాత ఈ పథకాన్ని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ పార్లమెంటులో ప్రకటించగలరని భావిస్తున్నారు.

క్రమశిక్షణాయుత చర్యలను సర్వత్రా వర్తింపచేయడానికి ఉద్దేశించిన ఈ పథకాన్ని దేశ ఆర్థికరంగలో క్లిష్టపరిస్థితినిఅధిగమించడానికి తోడ్పడే నిమిత్తం పార్లమెంటులోకాని, లైటుకాని చాలామంది ఎలపరచగలరని ప్రభుత్వ వర్గాలవారు అశాభావ వ్యక్తం చేస్తున్నారు

నిలకడి వేతనాలుపొందుతున్న ఉద్యోగులు సమాజంలోని ఇతర వర్గాలతో పాటు కొంతకాలం వరకు త్యాగాలను సమానంగా పంచుకోవడమన్నదే ఈ పథకంలో అంతర్లీనమైన ముఖ్య సూత్రం. కోర్కెల కొద్దిగుర్తులను నిరోధించడంద్వారా ధరలను అదుపులోకి తెచ్చాని కావలసిన అవకాశం కలుగుతుంది.

ఈపథకం క్రింద ఉద్దేశిస్తున్న ఇతర చర్యలలో, నిత్యావసర వస్తువులపంపిణీ చట్టం క్రింద నేరస్థులకు కఠినశిక్షలు విధించడం, సరుకు అక్రమనిల్వలను, లాభతృష్ణను అరికట్టడానికి మరింతగట్టి చర్యలు గైకొనడానికి అవకాశం కల్పిస్తారు. వివిధ రకాల వస్తువుల ధరలను స్థిరీకరించవలేయడానికి చర్యలు తీసుకుంటారు.

గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫార్సుల దృష్ట్యా కేంద్రప్రభుత్వోద్యోగుల కరువుభత్యం హెచ్చింపు సమస్యను త్వరపడంతో పెరుగుతున్న ధరలతో నిమిత్తంలేకుండా విడిగా పరిశీలించరాదని ప్రభుత్వం ఒక నిశ్చయానికి వచ్చినట్టు కనిపిస్తున్నది.

గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫార్సులను అమలుపరిచినట్టయితే కేంద్ర ప్రభుత్వానికి సాలీనా 60 కోట్ల రూపాయిల అదనపువ్యయం కాగలదని పేర్కొంటున్నారు. కేంద్ర డి.ఎ. రేట్లను రాష్ట్రోద్యోగులకుకూడా వర్తింపచేసినట్టయితే వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు 70 కోట్ల రూపాయిల అదనపువ్యయం కాగలదని అంచనా.

బెల్‌గ్రేడ్ నుండి చాగ్లా పయనం

బెల్‌గ్రేడ్ జూలై 23 (రాయిటర్)

భారత విదేశ వ్యవహారాల మంత్రి యంసి చాగ్లా యుగోస్లావియా అధ్యక్షుడు టిటోతోను ఉపాధ్యక్షుడు నాయకులతోను మధ్యధరా పరిస్థితిపై 2రోజుల పాటు చర్చలు జరిపి, నేడు ఇక్కడినుండి విమానంలో వెళ్ళారు.

కలకత్తా కాంగ్రెస్ సభలో గలభా

అల్లరిమూకపై పోలీసుల బాష్పవాయుప్రయోగం

కలకత్తా జూలై 23 (యు.ఎన్.ఐ)

కలకత్తా మైదానంలో ఫుట్‌బాల్ ఆట చూచివస్తూ దారిలో పోరంఘీలో కాంగ్రెస్‌వారి బహిరంగ సభపై రాళ్ళు రువ్విన రౌడీమూకలను తరలగొట్టడానికై పోలీసులు బాష్పవాయువుప్రయోగించారు.

బహిరంగ సభను పురస్కరించుకొని ఎర్పాటు చేసిన ఊరేగింపులో పాల్గొన్న వారు కొందరు నేడు ప్రయాణీకులు బస్సులపై రాళ్లు రువ్వినందువల్ల కొన్ని రోడ్లపై బస్సుల రాకపోకలను రద్దు చేసినట్టు రోడ్డురవాణా కార్పొరేషన్ ప్రకటించినది.

స్వామి వివేకానంద విద్యాసమితి
తెలుగు కళాశాల
(సాయం కళాశాల)
విద్యానగర్ - హైదరాబాద్-7.
ఈ కళాశాలయందు 1-8-67 నుండి P. U. C. B. A. i. తరగతులు తెరువబడును. P. U. C. తరగతిలో (1) చరిత్ర, (2) పౌరశాస్త్రము, (3) అర్థశాస్త్రము, (4) వాణిజ్యశాస్త్రము (5) గణితశాస్త్రము. (6) తెలుగు అను ఆరు విషయములు ఐచ్ఛికముగ బోధింపబడును. B.A తరగతిలో (1) చరిత్ర (2) రాజకీయ శాస్త్రము, (3) పౌరపరిపాలనము, (4) అర్థశాస్త్రము, (5) వాణిజ్య శాస్త్రము, (6) గణిత శాస్త్రము, (7) తెలుగు అను పదు విషయములు ఐచ్ఛికముగ బోధింపబడును.
ఈ కళాశాలలో ప్రవేశము పొందు విషయమున ప్రత్యేక మగు ఎట్టి నియమ నిర్బంధములును లేవు.
ఇతర విషయములు కళాశాల ప్రధానాధ్యాపకునివలన తెలిసి కొనవచ్చును.
(సం) కె. బాలేందుశేఖరం,
ప్రిన్సిపాల్.
31-7-67
Kuchi

వాయిదాపై ట్రాన్సిస్టర్
వెలకు రు. 25 మాత్రమే
బ్రిస్టల్ బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ధర రు. 250/- వెంటనే మీ ఆర్డర్లు బుక్ చేయండి.
BRITAIN AGENCIES,
P. B. 1232, DELHI-6.

అప్పు పొందండి
రు. 500-నుంచి రు. 12,000- వ్యక్తి జామీనుమీద వివాహము వ్యాపారము, ఇల్లు, కారు, స్కూటరు వగైరాలకు 60 తేలికైన వెలసరి వాయిదాలలో చెల్లింపబడ దగును. ఉచిత ప్రాస్పెక్టసుకు నేడే ఇంగ్లీషులో లేక హిందీలో వ్రాయండి.
KUBER FINANCE (P) LTD.,
(K.25) Seetla, AMRITSAR.

మృదువుగాను, సుఖవంతంగాను స్వరము చేయుటకు జ్ఞాపక ముంచుకోండి:
హెర్క్యులెస్

కోలింగ్ పట్టర్స్ అండ్ గ్రిల్స్
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్స్
సూపర్ ట్రేడింగ్ కంపెనీ;
5-1-752 మొదటి అంతస్తు బ్యాంక్ వీధి న్యూతాజ్ మహల్ హోటల్ ఎదుట, హైదరాబాద్-1.
ఫోన్: 46238 అండ్ 44497.

పబ్లిక్ నోటీస్

మహబూబ్‌నగర్ జిల్లా. షాద్‌నగర్ తాలూకా, భాజాగంజ్‌లో ఉన్న మల్లీ గ్రామ పంచాయతీ నెంబర్ - పాతది 4-50 కొత్తది 4-40న హైద్రాబాద్, మహరాజ్‌గంజ్ నివాసులు కీర్తిశేషులైన కె. రామయ్యగారి కుమారులు శ్రీ కొడారపు నీదయ్య, శ్రీ కొడారపు మురళిగార్లు 16-7-67న బహిరంగ వేలంలో అమ్మి యున్నారు.
సదరుమల్లీని నాక్లయింట్, షాద్‌నగర్ నివాసి, కె. వీరయ్యగారి కుమారుడు శ్రీ కజ్జం కృష్ణమూర్తి ఎక్కువ పాటతో కొన్నారు. నాక్లయింట్ పైన పేర్కొన్న యజమానులకు నాల్గవ వంతు అడ్వాన్సుగా చెల్లించి యున్నాడు. పైన పేర్కొన్న అమ్మకానికి పవిధమైన పేచీలు లేవు.
ఎవరికైన పవిధమైన ఆక్షేపణ ఉన్న యెడల ప్రకటన తేదీనుండి 7 రోజులలోపు దిగువ సంతకం చేసిన వారినిగాని లేక షాద్‌నగర్‌లోని నాక్లయింట్‌తోగాని సంప్రదించవలెను. గడువుతర్వాత వచ్చే అభ్యంతరాలు చెల్లవు. నేటి నుండి 7 రోజుల తర్వాత గడువు అయిపోయిన వెంటనే రిజిష్టర్ దస్తావేజు పూర్తి చేసుకోబడును.
వెంకటరావు దేశాయ్
(అడ్వొకేట్)
గోలీగూడ చమన్, హైద్రాబాద్.
(ఆర్-4288)

సంఘ ప్రయోజనాల దృష్టిలో కుటుంబ నియంత్రణ అమలు

మంత్రి పి. వి. నరసింహారావు విజ్ఞప్తి: పునశ్చరణ తరగతుల ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 23

కుటుంబనియంత్రణ కార్యక్రమాల సాఫల్యత నిర్ణీత లక్ష్యాలను సాధించడంపై గాక జవాబా పెరుగుదలను అరికట్టడానికి స్వచ్ఛందంగా కృషిచేయాలన్న సంకల్పాన్ని ప్రజలలో కల్పించడంపై నే ఆధారపడి ఉంటుందని రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖల మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నిన్న ఇక్కడ చెప్పారు.
కుటుంబనియంత్రణపై రెండు రోజుల పునశ్చరణ తరగతులకు ప్రారంభోత్సవం చేస్తూ, ఈ కార్యక్రమాలను కుల, మత, వర్గ దృష్టిలో కాకుండా సాంఘిక ఆర్థిక సమస్యలదృష్టితో పరిశీలించాలని శ్రీ నరసింహారావు విజ్ఞప్తి చేశారు. జనరల్ ప్రొటెక్షన్స్ కాలేజి ఈ తరగతులను ఏర్పాటు చేసింది.
పట్టణాలలో కంటె గ్రామాలలోనే ఈ కార్యక్రమాలు విస్తృతంగా అమలు జరుగుతున్నాయని, పట్టణాలు ఈ విధంగా వెనుకబడడం తగదని ఆయన అన్నారు.
ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ కుటుంబనియంత్రణ అమలు జరుపవలసిన ఆవశ్యకతను పొక్కి చెప్పారు.
అంతకు ముందు డాక్టర్ భక్తచంద్ర ఈ కాలేజి లక్ష్యాలకు గురించి వివరించారు. కాలేజి అధ్యక్షులు ఎమ్. జి. సైంకర్ స్వాగతం చెప్పారు. డాక్టర్ ఆర్. కె. ఖందారి వందన సమర్పణ చేశారు.

కేంద్ర,రాష్ట్రసంబంధాల సమస్యపై 28వ తేదీ రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ జూలై 23 పి.టి.ఐ.
కేంద్ర-రాష్ట్రసంబంధాలసమస్యపై రాజ్యసభలో ఈ నెల 28వ తేదిన అనధికారి తీర్మానంపై చర్చ జరుగుతుంది. మితవాద కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ యం. వి. భద్రం నోటీసు ఇచ్చిన తీర్మానంలో కేంద్రరాష్ట్ర సంబంధాల సమస్యపరిశీలనకు పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలని కోరారు.

మాస్కోలోని చైనాదౌత్య సిబ్బందికి పార్సిళ్ళు చేరకుండా నిలిపివేత

పెకింగ్ ప్రభుత్వం ఆరోపణ

హాంకాంగ్, జూలై 23 (రాయిటర్)
మాస్కోలోని చైనా దౌత్యబృందానికి పార్సిళ్లు చేరకుండా నిలిపివేయడం దౌత్యబృంద హక్కులకు భంగకరమని పేర్కొంటూ సోవియట్ యూనియన్‌కు చైనా ఆక్షేపణ తెలిపింది.
మాస్కో గ్రంథాలయానికి చైనా పత్రికలను మాస్కోలోని తమ దౌత్యబృందానికి రష్యా అధికారులు అందజేయలేదని ఆ పత్రికలో పేర్కొన్నట్టు పెకింగ్ రేడియో తెలిపింది.
చైనా ప్రచురణలను తీసుకోవడానికి కస్టమ్స్ కార్యాలయానికి గత నెల 9వ తేదిన తమ దౌత్య ప్రతినిధులు వెళ్ళారనీ, సోవియట్ అధికారులు ఎట్టి అనుమతి లేకుండా వాటి నీలుతీసుకొన్నిటిని స్వాధీనపరచుకున్నారని పెకింగ్ రేడియో తెలిపింది.
మాస్కోలోని చైనా దౌత్యాధికారి సోవియట్ విదేశాంగశాఖ కార్యాలయానికి ఆక్షేపణపత్రం అందజేశారు.

ఆగస్టు 12న లోక్‌సభ వాయిదాపడే సూచన

న్యూఢిల్లీ, జూలై 23 (పి. టి. ఐ)
లోక్‌సభ ప్రస్తుత సమావేశాలు ఆగస్టు 12వతేదీన వాయిదా పడుతాయని స్పీకర్ శ్రీ యస్. సంజీవరెడ్డి నేడు సూచనప్రాయంగా చెప్పారు.
అనేక విషయాలపై సభలో ప్రత్యేకంగా చర్చజరగాలని పెక్కు మంది సభ్యుల అభ్యర్థనను ప్రస్తావించి ఇప్పటికే మూడుమూడాపాలుసుండి సమావేశాలు జరుగుతున్నవనీ, ఆగస్టు 11 లేదా 12వ తేదీన సభ వాయిదా పడగలదని ఆశిస్తున్నామని స్పీకర్ అన్నారు.

కిరసనాయిలు రవాణా చార్జీలు పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 23
రష్యానుంచి దిగుమతి చేసుకునే కిరసనాయిలుకు రవాణాచార్జీలను సుమారు నూటికి 80పంతులు పెంచటానికి భారత ప్రభుత్వం సమ్మతించింది.
సూయజ్ కాలువ మూయబడినందున నౌకలు సుదీర్ఘమైన మార్గాన్ని అనుసరించవలసి రావడంతో రవాణా చార్జీలను మొత్తంమీద టన్నుకు రూ. 31-50 మాత్రం పెంచాలని రష్యా కోరింది. ఇప్పుడు పెంచబడిన మొత్తం రూ. 31-50కన్న ఎక్కువ. అదనంగా వున్న మొత్తాన్ని రష్యా ప్రభుత్వం భరిస్తుంది.
దేశంలో అవసరమైన మొత్తం కిరసనాయిలులో సుమారు నూటికి 20 వంతులు రష్యామించి దిగుమతిచేసుకోవడం జరుగుతున్నది.

అసెంబ్లీ సమావేశాల రద్దుకు మధ్యప్రదేశ్ గవర్నర్ సమర్థన

న్యూఢిల్లీ, జూలై 23
పార్లమెంటరీ వ్యవస్థలో ప్రధాని సలహానుగానీ, ముఖ్యమంత్రి సలహానుగానీ ప్రభుత్వాధినేత లేవరూ త్రోసి పుచ్చరని శాసనసభ సమావేశాలు వాయిదా వేయాలని శ్రీ డి. పి. మిశ్రా చెప్పిన సలహాను పాటించడంలో రాష్ట్ర గవర్నర్ తానుగూడా అదే విధంగా వ్యవహరించానని శ్రీ కె. పి. రెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

నెఫ్రానాటక కళాపరిషత్తు

నెల్లూరు జూలై 23
నెల్లూరు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన చతుర్థ నాటకకళా రసికుల నాటక, నాటిక పక్ష పాఠశాల నయ పోటీలు రాష్ట్ర స్థాయిలో 1968 జనవరి మొదటి వారంలో నెల్లూరు టవున్‌లో ప్రారంభించబడతాయి. వారం రోజులపాటు జరిగే యీ పోటీలలో ప్రవాసాంధ్ర నాటక సమాజములు పాల్గొనవచ్చు. వివరాలకు కార్యదర్శి నుండి తెలుసుకొనవచ్చు.

మోహిత్ చౌదరిపై కలకత్తా కోర్టులో మరొక కేసు దాఖలు

న్యూఢిల్లీ, జూలై 23 (పి. టి. ఐ)
పాకిస్తాన్ గూఢచారి కార్యకలాపాల కేసులో మోహిత్ చౌదరి తదితరులపై కలకత్తా కోర్టులో కేంద్ర నేర పరిశోధక సంస్థ మరొక కేసునుదాఖలు చేసిందనీ, దీనిపై మొదటి విచారణ జూలై 29నజరుగనున్నదని రక్షణాంగ శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న లోక్ సభలో చెప్పారు.
కేంద్ర ప్రభుత్వోద్యోగుల కదువు భత్యం పెంచడం గురించి నిర్ణయించడానికి మరికొంత సమయం అవసరమని ఆర్థికశాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి చెప్పారు.
లోక్ సభ నేడు ద్రవ్య బిల్లును ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వ వర్తమాన సంవత్సర బడ్జెట్‌పై చర్చ పూర్తయింది. ఆరోగ్యశాఖ, తదితర శాఖల పద్దులన్నిటిని లోక్ సభ మూజువాణి ఓటుతో మంజూరు చేసింది. ఇంకా మిగిలిన పద్దులపై చర్చ వచ్చే వారంలో పూర్తవుతుంది.

చవాన్‌పై హక్కుల తీర్మానం

మధ్యప్రదేశ్ పరిస్థితిపై లోకసభలో శ్రీ చవాన్ ప్రకటన ఆ రాష్ట్ర గవర్నర్ చెప్పినట్టు పత్రికలలో వచ్చిన వార్త పరస్పర విరుద్ధంగా ఉన్నందున, రక్షణాంగశాఖ మంత్రి సభను తెడదారి పట్టించారని శ్రీ మధులిమాయే హక్కుల తీర్మానం ప్రతిపాదించడానికి నోటీసు ఇచ్చారు.
తాను చెప్పిన మాటలపై నే గట్టిగా నిలబడుతున్నానని శ్రీ చవాన్ అన్నారు.
ఈ ఇద్దరి ప్రకటనలో వైరుధ్యం ఉన్నదీ, లేదీ పరిశీలిస్తానని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

మహాత్మాగాంధీ రోడ్‌పై వాహనాల పార్కింగ్ నిబంధనలు

నేటి నుండే అమలు

హైదరాబాద్, జూలై 23
రాకపోకలను క్రమబద్ధం చేసే రోడ్డు నియమాలను నిరాకరించే తలంపులో సికింద్రాబాద్‌లోని మహాత్మా గాంధీ రోడ్డులలో జూలై 24వ తేదీనుంచి యీ క్రింద పేర్కొన్నపార్కింగు నిబంధనలు అమలు పరచనున్నట్లు ప్రజల సమాచారార్థం హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాల పోలీసు కమీషనరు ప్రకటిస్తున్నారు.
మహాత్మా గాంధీ రోడ్డు తూర్పు వైపున ప్యారడైజ్ క్రాస్ రోడ్స్ నుంచి కర్బలామైదాన్ ట్రాఫిక్ జంక్షను వరకు పార్కింగ్‌ను అనుమతించరు. ఈ రోడ్డు పడమటి భాగంలో పార్కింగ్‌ను అనుమతిస్తారు.
మహాత్మాగాంధీ రోడ్డు పడమటి వైపున కర్బలామైదాన్ ట్రాఫిక్ జంక్షను నుంచి నేరింగ్ క్లబ్బు వరకు పార్కింగును అనుమతించరు. ఈ రోడ్డు తూర్పు భాగంలో-సదాసన్ అండ్ సన్స్ (కర్బలా మైదాన్ వద్ద) గేటు నుంచి అమానుల్లా పాదర్గా కంపౌండు ఉత్తరపు చివరి వరకు-పార్కింగును అనుమతిస్తారు.
మహాత్మాగాంధీరోడ్డుపై అమానుల్లా పా దర్గానుంచి నేరింగ్ క్లబ్ ట్రాఫిక్ జంక్షను వరకు రెండు వైపులాపార్కింగు ఉండదు.

అమెరికన్ కవి కాండ్‌బర్గ్ మృతి

ఫ్లాట్‌బాష్, నార్త్ కరోలినా, జూలై 23
ప్రఖ్యాత అమెరికన్ కవి కార్ల్ శాండ్‌బర్గ్ నిన్న మరణించారు. ఆయన వయస్సు 89 సంవత్సరాలు.

వేతనాల స్తంభన సూచనకు కార్మిక శాఖ వ్యతిరేకత

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ)
వేతనాలను స్తంభింపజేయాలనే ప్రతిపాదనను కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది.
కొన్నాళ్ల క్రితం ముఖ్యమంత్రుల సమావేశం జరిగినప్పుడు వేతనాల, ధరల స్తంభనకు చర్యలు గైకొనాలనే ప్రతిపాదన ఒకటి పరిశీలనకు వచ్చింది. ఇతర మంత్రులతో ఈ విషయాన్ని చర్చించగలనని అప్పట్లో ఉపప్రధాని, ఆర్థిక మంత్రియైన శ్రీ మొరార్జీదేశాయ్ సమావేశంలో ప్రకటించారు.
ప్రస్తుత పరిస్థితులలో వేతనాలను స్తంభింపజేయడం అంటే ధరల పెరుగుదల దృష్ట్యా వేతనాల విలువను తగ్గించడమే కాగలదని కార్మిక మంత్రిత్వశాఖ ఆర్థిక శాఖకు పంపిన ఒక లేఖలో స్పష్టం చేసినది.

బొగ్గుగని కార్మికుల వేజ్‌బోర్డు సిఫార్సులపై త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ)
బొగ్గుగని కార్మికుల వేజ్‌బోర్డు సిఫార్సులపై ప్రభుత్వం నిర్ణయాన్ని కేంద్ర కార్మికమంత్రి శ్రీ జె. యల్. పాత్రి వచ్చే వారం పార్లమెంటులో ప్రకటిస్తారని తెలిసినది.

వర్ధమాన దేశాలకై నిపుణుల "బ్యాంక్"

ఐక్యరాజ్యసమితి ఉపసంఘం అధ్వర్యాన ఏర్పాటైన సమావేశం సిఫార్సు

న్యూఢిల్లీ, జూలై 23 (యు.ఎస్.ఐ)
ప్రపంచ దేశాలన్నీ కలిసి సాంకేతిక నిపుణులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఇటీవల ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలైన "యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్", "యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్"ల అధ్వర్యానజరిగిన సమావేశం సూచించినది.
ఈ సమావేశంలో వివిధ సాంకేతిక రంగాలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు.
కొన్ని పేటెంట్లకు హక్కులనుకొంటి వాటిని వర్ధమాన దేశాలకు ఇచ్చివేయాలని ఒక నిపుణుడు సూచించారు. యునైటెడ్ నేషన్స్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యు.ఎస్.ఐ.డి.ఒ) ఈ విషయాన్ని పరిశీలించాలని ఆయన కోరారు.
వర్ధమాన దేశాలలో పూర్తిగాగానీ, కొన్ని స్వదేశీ భాగాలతోగాని తయారయ్యే సరకుల ఎగుమతిని అభివృద్ధి పరచడానికి ఈ సమావేశం మార్గాలను ఆలోచించినది.
ఈ సమావేశాలలో గైకొన్న నిర్ణయాలను ఐక్యరాజ్యసమితి వాణిజ్యాభివృద్ధి బోర్డు ఉపసంఘమైన ఉత్పత్తి దారుల సంఘం సమావేశానికి సమర్పించారు. బోర్డు వచ్చేనెల సమావేశమైనప్పుడు ఈ సూచనలు, నిర్ణయాలపై తుది నిర్ణయాలు జరగవచ్చు.
సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవడమన్నది వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న ఒక ముఖ్య సమస్య అనీ, ఈ సమస్య పరిష్కారానికిగాను నిపుణులతో కూడిన ఒక బృందాన్ని లేక "ప్రపంచ జ్ఞాంకు"ను ఏర్పాటు చేసుకోవచ్చునని సమావేశం సిఫార్సు చేసినది.

కుమారమంగళం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సందర్శన

మద్రాసు, జూలై 23
భారత వైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ పి. పి. కుమారమంగళం శుక్రవారం కొన్ని గంటలసేపు మద్రాసులో గడిపారు. ఆవడిలోని భారీ శకటాల కర్మాగారాన్ని ఆయన సందర్శించారు. ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ యస్. బోంధి వేర్వేరు విభాగాలను ఆయనకు చూపించారు. జనరల్ కుమారమంగళం వెంట ఆర్డినెన్స్ దళ ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ ఎన్. సి. అయ్యప్ప, వైనిక దళం కేంద్ర కార్యాలయంలో ప్రధాన ఇంజినీర్ మేజర్ జనరల్ కె. యస్. డూబే ఉన్నారు. ఆరోజు సాయంత్రం వెంగళూరు వయాణమయ్యేముందు, జనరల్ కుమారమంగళం, రాజకవన్ వెళ్లి గవర్నర్‌ను కలుసుకున్నారు.

సాంకేతిక విద్యా సంస్థలకు అదనపు వసతి సౌకర్యాలు

ప్రాంతీయ సంఘం సిఫార్సులు

మద్రాసు, జూలై 23
సాంకేతిక విద్యావ్యవహారాల అఖిల భారత మండలి తాలూకు దక్షిణ ప్రాంతీయ సంఘం సమావేశం ఇటీవల జరిగినది. మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్, అగ్రాసనాధిపత్యం వహించారు. దక్షిణ ప్రాంతంలోని వేర్వేరు సాంకేతిక శిక్షణా సంస్థలలో వసతి గృహాల నిర్మాణానికిగాను 44 లక్షల రూపాయలు ఖర్చు చేయాలని ఈ సంఘం సిఫార్సు చేసింది. ఎక్కడైనా సరే. వందేసి గదులుండే వసతి గృహాలను నిర్మించేందుకుసాధ్యమైనంత వరకూ పూనుకోవాలన్నారు. ఇందువల్ల, వసతి గృహాలలోని గదులలో విద్యార్థుల రద్దీని తగ్గించేందుకు వీలు కాగలదన్నారు.
దక్షిణాదిలోట్రైబ్యూనాల్గింటికి చెందిన విద్యార్థులకు ప్రవేశం ఉండే పద్ధతిన, కేరళలో పోకనూర్ అనేచోట, ముద్రణకు సంబంధించిన సాంకేతిక విషయాలలో డిప్లమా తరగతులను నిర్వహించే ఒక పాఠశాలను నెలకొల్పాలన్న ప్రతిపాదనను ఈ ప్రాంతీయ సంఘం ఆమోదించింది. ఈ పాఠశాలను ఏర్పాటు చేయడానికి 20 లక్షల రూపాయలు ఖర్చవుతాయని అంచనా.
హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్టణాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లుఒక్కొక్కదానిలోనూ, ముప్పయ్యేసి మంది విద్యార్థులను నేర్చుకోవానికి వీలుగా, మండుల, పోషధాల తయారీ (ఫార్మసీ) కి సంబంధించిన డిప్లమా కోర్సును ప్రారంభించే దిశగా తగ్గ ఏర్పాట్లు జరగాలని కూడా ఈ ప్రాంతీయ సంఘం సిఫార్సు చేసింది.
కొత్తగా పాలిటెక్నిక్‌లను నెలకొల్పేముందు, తయారయ్యే సాంకేతిక సిబ్బందిని పనిలోకి తీసుకుని తద్వారా వారి విద్య సద్వినియోగం పడేట్టుగా, పేర్కొన్న పరిశ్రమలవారు శ్రద్ధగా పూనుకునేట్టు చేయటం చాలా అవసరమని సంఘం అభిప్రాయ పడింది. అయా ప్రాంతాలలోని పరిశ్రమలలో పని చేసేందుకు ఏయే రకాల సాంకేతిక సిబ్బంది అవసరమో తెలుసుకుని ఆ ప్రకారం అయా విషయాలలో యువజనులకు తరిఫీదివ్వాలిగాని, పరోక్షకటినంటీ వస్తున్న ఒక వద్దతి ప్రకారం కోర్సులను ఏర్పాటు చేయడం మంచిది కాదని సూచించింది.
11 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో, బెంగుళూరులో ఫార్మసీలో డిప్లమా కోర్సును నడపే ఒక సంస్థను నెలకొల్పాలన్న ప్రతిపాదనను, ప్రాంతీయ సంఘం ఆమోదించింది. ఈ శిక్షణా సంస్థలో, పట్టా అర్హత వైనమంతిని చేర్చుకునేందుకు వీలుంటుంది.
దక్షిణాదిలోట్రైబ్యూనాల్గింటికి చెందిన విద్యార్థులకు ప్రవేశం ఉండే పద్ధతిన, కేరళలో పోకనూర్ అనేచోట, ముద్రణకు సంబంధించిన సాంకేతిక విషయాలలో డిప్లమా తరగతులను నిర్వహించే ఒక పాఠశాలను నెలకొల్పాలన్న ప్రతిపాదనను ఈ ప్రాంతీయ సంఘం ఆమోదించింది. ఈ పాఠశాలను ఏర్పాటు చేయడానికి 20 లక్షల రూపాయలు ఖర్చవుతాయని అంచనా.
హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్టణాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లుఒక్కొక్కదానిలోనూ, ముప్పయ్యేసి మంది విద్యార్థులను నేర్చుకోవానికి వీలుగా, మండుల, పోషధాల తయారీ (ఫార్మసీ) కి సంబంధించిన డిప్లమా కోర్సును ప్రారంభించే దిశగా తగ్గ ఏర్పాట్లు జరగాలని కూడా ఈ ప్రాంతీయ సంఘం సిఫార్సు చేసింది.
కొత్తగా పాలిటెక్నిక్‌లను నెలకొల్పేముందు, తయారయ్యే సాంకేతిక సిబ్బందిని పనిలోకి తీసుకుని తద్వారా వారి విద్య సద్వినియోగం పడేట్టుగా, పేర్కొన్న పరిశ్రమలవారు శ్రద్ధగా పూనుకునేట్టు చేయటం చాలా అవసరమని సంఘం అభిప్రాయ పడింది. అయా ప్రాంతాలలోని పరిశ్రమలలో పని చేసేందుకు ఏయే రకాల సాంకేతిక సిబ్బంది అవసరమో తెలుసుకుని ఆ ప్రకారం అయా విషయాలలో యువజనులకు తరిఫీదివ్వాలిగాని, పరోక్షకటినంటీ వస్తున్న ఒక వద్దతి ప్రకారం కోర్సులను ఏర్పాటు చేయడం మంచిది కాదని సూచించింది.
11 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో, బెంగుళూరులో ఫార్మసీలో డిప్లమా కోర్సును నడపే ఒక సంస్థను నెలకొల్పాలన్న ప్రతిపాదనను, ప్రాంతీయ సంఘం ఆమోదించింది. ఈ శిక్షణా సంస్థలో, పట్టా అర్హత వైనమంతిని చేర్చుకునేందుకు వీలుంటుంది.

నక్సల్‌బారీలో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొన్నట్టు వెల్లడి

కలకత్తా, జూలై 23 (యు.ఎస్.ఐ)
నక్సల్‌బారీలోని తీవ్రవాదుల రహస్య స్థావరాలన్నిటిని ధ్వంసం చేయడం జరిగినదని, తిరుగుబాటు శక్తులను ప్రోత్సహించిన ప్రధానులైన నుమారు వందమంది ఆ ప్రాంతంనుండి పారిపోయారని పశ్చిమబెంగాల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ముఖర్జీ చెప్పారు.
నక్సల్‌బారీ, ఖరీబారీ, ఫాన్సిదేవా ప్రాంతాలలో ఐదురోజుల పాటు పర్యటించి శ్రీ ముఖర్జీ నిన్న కలకత్తాకు తిరిగి వచ్చారు. పోలీసు చర్యవల్ల ఆశించిన ఫలితాలను సాధించగలిగామని ఆయన చెప్పారు. రైతులు పొలాలలో నిర్భయంగా వ్యవసాయ పనులు చేసుకుంటున్నారని ఆయన చెప్పారు.
నక్సల్‌బారీకి చైనా నుండి కాని పాకిస్తాన్‌నుండి కాని ఆయుధాల దొంగరవాణా జరిగినట్లు తనకు సమాచారం లేదని ఆయన అన్నారు.
నిర్దిష్టమైనఅభియోగాలపై ముగ్గురు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను అరెస్టు చేసినట్లు కూడా పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ చెప్పారు.

గగన్ పహాడ్‌వద్ద ఫిరంగి కాల్పుల అభ్యాసం

ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్ జూలై 23
భారతీయ వైనికదళం, ఫిరంగి కేంద్రం పశ్చిమ హైదరాబాద్‌లోని గగన్‌పహాడ్ రేంజీలలో జూలై 24, 25వ తేదీలలో ఉదయం 8-30 గంటలనుండి సాయంత్రం 4-30 గంటలవరకు ఫిరంగి కాల్పుల అభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తుంది.
కాల్పుల సమయంలో ప్రమాదస్థలం లోకి మనుషులు, పశువులు ప్రవేశించరాదు. ఉండరాదు. రేంజీలో వైనిక దళం ఉపయోగించిన వస్తువులను తాకరాదు. పేలనిగుండ్లవద్దకు వెళ్ళరాదు తాకరాదు. అటువంటి గుండ్లు కనిపించిన వెంటనే ఆ విషయాన్ని గ్రామాధికారికి తెలియజేయాలి. ఆయన సమీపంలోని పోలీసు స్టేషన్‌కు ఆ సమాచారాన్ని పంపగానే అందజేయాలి. పేలని గుండ్లు చాలా ప్రమాదకరమైనవి. ఏ మాత్రం వాటిని తాకినా ప్రాణనష్టం సంభవిస్తుంది.
కాల్పుల అభ్యాసం ఫలితంగా ఆస్తులకు నష్టంకలిగే సందర్భంలో నష్టం వాటిల్లిన తేదీనుండి వారంలోపులోపుగా వైనికదళం వెంట ఉండే రెవిన్యూ అధికారికి నష్టపరిహారార్థమై దరఖాస్తులు అందజేయాలి. గడువు తర్వాత అందే దరఖాస్తులను స్వీకరించడం జరగదు.
సరిహద్దులోని గ్రామాలు:- కొత్వాల్‌గూడ గగన్‌పహాడ్, పంపాపాడు, బద్వాలి.

బొంబాయిలో 1.5 లక్షల విలువగల దొంగ బంగారం స్వాధీనం

బొంబాయి, జూలై 23 (యు.ఎస్.ఐ)
బొంబాయి నగరంలోని వివిధ ప్రాంతాలలో కస్టమ్స్ అధికారులు నిన్న ఏకకాలంలో దాడిచేసి లక్షా 50 వేల రూపాయల విలువగల దొంగ బంగారం స్వాధీనం చేసుకున్నారు. 76 బంగారుకడ్డీలు స్వాధీనం చేసుకున్నారు.
ఈసందర్భంలో ఒకవ్యక్తిని అరెస్టు చేసారు.

పంచాంగం

సోమవారం, జూలై 24
స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆషాఢ కృష్ణ తదియ సాయం. గం. 8-32 నిముల వరకు. తదుపరి చవితి. ధనిష్ఠ ఉదయం 7-08 నిముల వరకు. తర్వాత శతభిషం పగ్గ. మధ్యాహ్నం గం 2-49 నిముల నుండి గం 4-30 నిముల వరకు.
దినమంతయు సర్వసాధారణముగా శుభము. ఉదయము ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు లాభదాయకము. వ్యాపార ములకు పురోగతి. సాయంకాలము స్వేచ్ఛగా లేకుండా గృహమందే యుండు మారుగులకూ ప్రయాణమునకు విషయ ములకు ఇబ్బందులు కలుగును. సేవాయోగ్యతకు శుభము.
మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సారస్వత, కళాకారగసంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకు బహిరంగ సభలకూ శుభము.
వ్యాపార రంగం-పండి, ప్రత్తి, కనపనార యథాతథముగా నుండును. బంగారము, మామిడి, నూనెగింజలు, స్టాకులు, పేర్లధర పెరుగును.

వెంకటేశ్వర వినుతి కావ్యావిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)
సిద్దిపేట, జూలై 23
సిద్దిపేట మాతశోర్వల పాఠశాల భవనంలో స్థానికసాహితి వికాసమండలి పక్షమున ఇటీవలజరిగిన సమావేశంలో సుప్రసిద్ధకవి శ్రీ వేమురుగంటి నరసింహదాసులు రచించిన "శ్రీ వేంకటేశ్వర వినుతి" అనుకావ్యము ఆవిష్కరింపబడినది. సభకు శ్రీ పి.వి. రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ డి. గోపాలకృష్ణ ప్రార్థనతో కార్యక్రమము ప్రారంభమైనది. మండలి కార్యదర్శి శ్రీ వెంకటరామయ్య సాహితీ వికాస మండలి చేయుచున్న కృషిని వివరించి ముఖ్యాతిథులను పుష్పమాలాలం కృతులను చేశారు. మండలి ఉపాధ్యక్షులు శ్రీ డి. నరసింహాచార్యులు స్వాగతవచనములు పలికారు.
రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎం. వి. రాఘవరావు కావ్యమును ఆవిష్కరించి కవిని, కావ్యమును మిక్కిలి ప్రశంసించారు.
కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ పరాశరు గోపాల కృష్ణమూర్తి ప్రసంగించుచూ శ్రీ వేమురుగంటి వారు విద్యావంతులైన కవిపుంగవులనియు, వర్ణితాంశమన్నులనియు వారికవిత్వము మృదుమధురమై, భావస్ఫోరకమై రసికులను ఆకర్షించునట్లుగా నుండెననియు కొనియాడిరి.
శ్రీ కె. వి. రాఘవాచార్యులు కావ్యములోని విశేషములను వివరించుచు ఉపన్యసించారు.
అధ్యక్షులు శ్రీ పి. వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ "శ్రీ నరసింహాచార్యులు గొప్ప కవులు వారి కవిత నులభసుందరమైనది. ఈ "వేంకటేశ్వర వినుతి" కావ్యము మనోహరమై భక్తిరస పూర్ణమై సరళమైన శైలిలో నుండి పండిత పామరజనమును

ప్రధాని సహాయకనిధికి విరాళాలకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 23

కరువు ప్రాంతాలలోని బాధితులకు సహాయంచేసే నిమిత్తంప్రధానిసహాయక నిధి ఏర్పాటుచేయబడింది. ప్రజలు కంపెనీలు, వర్తకసంస్థలు ఈనిధికి అధిక మొత్తాలను విరాళంగా ఇవ్వడాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంలో జాతీయ రక్షణనిధి, జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధి విరాళాలమాదిరిగానే. ఈ నిధికి విరాళాలు అందజేసే వ్యక్తులకు ఆదాయపుపన్ను రిబేటు ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది. సంవత్సరంలో మొత్తంమీద రూ. 250లు లేక అంతకు ఎక్కువపైకంచొప్పునా ప్రధాని కరువు సహాయకనిధికి ఇచ్చే విరాళాలకు పన్ను రిబేటు లభిస్తుంది విరాళాల మొత్తాలకు గరిష్ఠ పరిమితి నిబంధనఉండదు. దాత పూర్తి ఆదాయానికి వర్తించే పన్ను సగటు రిబేటునుబట్టి రిబేటు లెక్కకట్టబడుతుంది. అయితే కంపెనీ విషయంలో విరాళాల మొత్తంలో 5 శాతానికి ఇది పరిమితి చేయబడుతుంది జాతీయ రక్షణనిధి, జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధి విషయంలోకూడా ఇదే పద్ధతి వర్తింపులోఉన్నది.

వాణిజ్య బ్యాంకుల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం

ఆహారకార్పొరేషన్ మాజీచైర్మన్ పాయ్‌సూచన

హైదరాబాద్, జూలై 23 (పి. టి. ఐ)

వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతులలో సాగించేందుకు సహాయం చేయడానికి, మార్కెటు సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి వాణిజ్యబ్యాంకులు సహాయకసంస్థగా ఏర్పడి సుమారు 250 కోట్ల రూపాయలదాకా పెట్టుబడిపెట్ట వచ్చునని ఆహారకార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ టి. ఏ పాయ్ ఇక్కడ ఆంధ్రప్రదేశ్ కృషిక్ సమాజ్ వార్షిక సమావేశంలో అధ్యక్షోపన్యాసంచేస్తూ అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి ప్రారంభమై 20 సంవత్సరాలుగడిచినా రైతే మిల్లులు ట్రాక్టర్లు బుల్‌డోజరు కూడా ఉత్పత్తి చేసుకోగలిగిన స్థితికి దేశం రాలేదని ఆయనఅన్నారు.

జీవితభీమాసంస్థవ్యవసాయానికిఅధిక మొత్తాలను కేటాయించాలని కూడా ఆయన కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతవహిస్తూ ఈ రోజుల్లో ప్రతిసమస్యా రాజకీయాలతో ముడిపడి పోయిందని, కృషిక్ సమాజ్ రాజకీయాలకు దూరంగాఉంటూ రైతాంగానికి ప్రాతినిధ్యం వహించాలన్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ పి. శివ్మా రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ విధానాలు రుపొందించే పెద్దలకు వ్యవసాయవిషయంలో సామాన్యపరిజ్ఞానం కూడా లేదన్నారు.

యువకులు, గ్రాడ్యుయేట్లు గ్రామాలలోకివెళ్లి వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలని ఆయన ఉద్బోధించారు. శ్రీ సి. బాలిరెడ్డి వందన సమర్పణ చేశారు.

గత నెలలో మరి 5 ప్రైవేటు కంపెనీల నమోదు

హైదరాబాద్, జూలై 23

రాష్ట్రంలో జూన్ మాసంలో మొత్తం రూ. 22,70 వేలు అనుమతించిన మూల ధనంతోఅయిదు ప్రయివేటు కంపెనీలు నమోదు అయ్యాయి. ఈ నెల రద్దు అయిన రెండు కంపెనీల రద్దు దార్లపై కంపెనీ ఆక్టులో జమకట్ట వలసిన సొమ్ము తమదగ్గర ఉంచుకొన్నందుకుగాను ఆ సొమ్ము మొత్తంపై జుల్మానాగా విధించేడబ్బు క్రింద, జుల్మానాక్రింద మొత్తంరూ. 127వసూలుచేశారుఈసమీక్షామాసంలో అవసరమైన పత్రాలు కంపెనీల రిజిస్ట్రారుకు పంపనందుకుగాను ఆరు కంపెనీలపైనా, ఆకంపెనీల అధికారులపైనా రద్దుఅయిన ఒక కంపెనీ తాలూకు రద్దు దారులపైనా కేసులుపెట్టారు.ఈ నెలలో అవసరమైన పత్రాలు అందచేయని ఒక కంపెనీపైనా ఆ కంపెనీ ఎ అధికారులపైనా వచ్చిన మూడు కేసుల విషయంలోనూ, రద్దు అయిన కంపెనీ తాలూకు రద్దు దారుపై వచ్చిన కేసు విషయంలోనూ న్యాయస్థానంలో తీర్పు చెప్పారు. ఈ కేసులకు సంబంధించి మొత్తం రూ. 850 లు.జుల్మానా విధించారు.

చెకొస్లవేకియాకు భారతీయ గ్రంథాల ప్రదానం

న్యూఢిల్లీ, జూలై 23

చెకొస్లవేకియాలో ప్రాచ్యశాస్త్ర శాస్త్రాధ్యయన సంస్థకు అందచేసే నిమిత్తం భారత దేశానికి సంబంధించిన వివిధ విషయాలపై విరచితమైన 58 గ్రంథాలను భారత రాయబారి శ్రీ జె. కె.ధామిజా, చెకొస్లవేకియా వైజ్ఞానిక శాస్త్ర పరిషత్తుకు బహుమతిగా ప్రదానం చేశారు.

ఈ ప్రాచ్యశాస్త్ర శాస్త్రాధ్యయన సంస్థలో ఆఫ్రికా, ఆసియా దేశాల చరిత్ర, భాషలపై పరిశోధన జరుగుతున్నది. ఈ గ్రంథ ప్రదానం సందర్భంగా జరిగిన సమావేశానికి చెకొస్లవేకియా వైజ్ఞానిక శాస్త్ర పరిషత్తు, ప్రాచ్యశాస్త్ర అధ్యయన సంస్థ, విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు చెందిన అధికారులు, హాజరయ్యారు. భారతీయ గ్రంథాలను పరిషత్తు అధ్యక్షులు ప్రముఖ విద్యావేత్త ఫ్రాంటిషెక్ మాస్ స్వీకరించారు. ఆయన ఈ సందర్భంగా భారత రాయబారికి అభినందనలు తెలియచేస్తూ ఈ గ్రంథాలు భారతీయ శాస్త్రాది విషయాలు అధ్యయనం చేయడానికేకాక భారతదేశాన్ని అవగాహన చేసుకోడానికి కూడా తోడ్పడతాయని అన్నారు.

వుహాన్ పట్టణంలో మావో వ్యతిరేక వర్గాల అణచివేత

టోక్యో, జూలై 23 (ఎ.పి)

సెంట్రల్ చైనాలోని వుహాన్ అనే పారిశ్రామిక పట్టణంలో తిరుగుబాటు వర్గం చేతుల్లోచిక్కి నిర్బంధంలో ఉండిన మావో సన్నిహితులు తప్పించుకు "విజయవంతంగా" పెకింగ్‌కు చేరుకొన్నట్టు పెకింగ్ రేడియో నేడు ప్రకటించినది.

అందులోవారు ఉపప్రధాని హీసీ టెంపస్యూ, మావో జాయకత్సూ వహించిన సాంస్కృతిక విప్లవ మండలిలో వీరిద్దరూ సభ్యులు.

వుహాన్ పట్టణంలో సాంస్కృతిక విప్లవ సమన్వయాలను పరిష్కరించడానికి గాను వీరిద్దరినీ అక్కడికి పంపినట్టు పెకింగ్ రేడియో ప్రకటించినది.

హీసీ, జాంగ్ ఇద్దరూ "విజయవంతంగా తిరుగుబాటుచేసి పెకింగ్ రేడియో తెలిపిన ప్రకటనప్రకారం వుహాన్ పట్టణంలో మావో ప్రభుత్వానికి వ్యతిరేకంగాతిరుగుబాటు చేసిన వైపున్నవి లొంగదీయడం జరిగి ఉంటుందని భావిస్తున్నారు.

తూర్పు యూరోపు దేశాలతో సరుకుల దిగుమతి తగ్గుదల

పశ్చిమరాజ్యాల ప్రాజెక్టేతర సహాయం పరిణామం

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ)

దిగుమతుల నిబంధనలనుసడలించడం వల్ల తూర్పుయూరపు దేశాలతో వాణిజ్యంలో కొన్ని చిక్కులు పర్యవసానాలని పి.టి.ఐ. ప్రత్యేక విలేఖరి శ్రీ ఎస్. నీలకంఠన్ వ్రాస్తున్నారు.

విదేశమారకం కొరత కారణంగా పశ్చిమయూరోపు దేశాల నుండి దిగుమతులపై ఆంక్షలు విధించిన కాలంలో ఇండియా ధరలు అధికంగావున్నా, తూర్పుయూరోపు దేశాల నుండి రూపాయలలో చెల్లింపు పద్ధతిపై కొన్ని ముడి సరుకులుదిగుమతి చేసుకొన్నది.అప్పట్లో మార్గాంతరంలేక ఇందుకుపూనుకోవలసి వచ్చింది.

కాని ఇప్పుడు పశ్చిమరాజ్యాల నుండి ప్రాజెక్టేతర సహాయం అందుబాటులో ఉన్న కారణంచేత పశ్చిమరాజ్యాలనుండి దిగుమతులు చేసుకోవడం లాభసాటిగా మారింది. తూర్పు యూరోపుదేశాల నుండి దిగుమతులు చేసుకోవడానికి మంజూరు చేసిన అనేక లైసెన్సులునిరుపయోగంగా పడివున్నాయి. ఈ దేశాల నుండి66లో దిగుమతిచేసుకొన్న దానిలో ఈయేడు 30 శాతమే దిగుమతి జరుగవచ్చు.

ఈ దేశాల నుండి ఇండియా కొనుబడి తగ్గితే ఇండియా నుండి ఆ దేశాలు చేసుకొనే దిగుమతులుకూడా తగ్గిపోవచ్చు. తూర్పు యూరోపు దేశాలుతమవస్తువుల ధరలు తగ్గించివేస్తే తప్ప ఈపరిస్థితి తొలగే సూచనలేదు.

వికలాంగులకు ఉపాధులు

హైదరాబాద్ జూలై 23

హైదరాబాదులోని ప్రత్యేక ఉద్యోగ సాధక కేంద్రం అధికారి జూన్ నెలలో 8 మంది వికలాంగులకు ఉద్యోగాలు చూపించగలిగారు. వీరితో కలుపుకొని ఇప్పటివరకు ఈ కేంద్రంద్వారా ఉద్యోగాలు పొందినవారి సంఖ్య 447కి పెరిగింది. వీరిలో 66 మంది చెవిటి-మూగవారు,39 గుడ్డివారుకూడా ఉన్నారు.

జూన్‌లో 27 మంది వికలాంగులు ప్రత్యేక ఉద్యోగ సాధక కేంద్రంలో తమ పేర్లు నమోదు చేశారు. వీరిలో చెవిటి-మూగవారు ముగ్గురు, గుడ్డివారు ముగ్గురు ఉన్నారు.

ప్రత్యేక ఉద్యోగ సాధక కేంద్రంలో పేర్లు నమోదుచేసి ఇంకా ఉద్యోగాలు పొందకుండా ఉన్న వికలాంగుల సంఖ్య 1967 జూన్ నెలాఖరు నాటికి 444 ఉంది. వీరిలో గుమాస్తాపనులకు, నిపుణత అవసరమైన పనులకు, నిపుణత అవసరంకాని పనులకు పేర్లు నమోదు చేసిన వారి సంఖ్య వరుసగా వారీగా 132,102,210 చొప్పున ఉంది.

ఇంజనీరింగ్ విద్యా బోధన విస్తరణకు కేంద్రం సంకల్పం

66-67 సంవత్సర విద్యాశాఖ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 23 (పిటిఐ)

డిగ్రీస్థాయిలో ఇంజనీరింగ్ విద్యా బోధనను వచ్చే నాలుగు అయిదవ ప్రణాళికలలో విస్తరించాలని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ సంకల్పిస్తున్నట్టు 66-67 సంవత్సర నివేదికపేర్కొన్నది.

నాలుగవ ప్రణాళికలో హిందీ అభివృద్ధికి 7.60 కోట్లు, సంస్కృత భాషాభివృద్ధికి 2.30 కోట్లు ఆధునిక భారతీయ భాషల అభివృద్ధికి ఒక కోటి కేటాయించ నున్నట్టుకూడా ఈ నివేదిక తెలుపుతున్నది.

ఈ సంవత్సరం భౌతిక శాస్త్రం,రసాయనిక శాస్త్రం, గణితం, వృక్షశాస్త్రం వ్యవసాయ శాస్త్రంలో ప్రాథమిక పారిశ్రామిక పరకోశాలను నిర్మాణ చేయడం పూర్తి అయినట్టు కూడా నివేదిక ప్రకటించినది.

దేశంలో విద్యా బోధన అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందినట్టు విద్యామంత్రిత్వ శాఖ 66-67 సంవత్సర నివేదిక తెలుపుతున్నది.

ఆరునుండి 11 సంవత్సరాల మధ్య వయస్సుగల బాల బాలికలలో 92.2 శాతం మందికి ప్రాథమిక విద్యగరపడం నాలుగవ ప్రణాళిక లక్ష్యం.

పాఠశాలల స్థాయిలో విద్యా ప్రమాణాలను అభివృద్ధి పరచడానికి రాష్ట్రాలకు 16.19 లక్షలు కేంద్రం కేటాయించింది.

ట్రెయినింగ్ పొందని టీచర్లకు శిక్షణ నివ్వడానికి పది రాష్ట్రాలలో కరెస్పాండెన్సు ప్రారంభించ నిర్ణయించారు.

తపాలాశాఖ జీవిత భీమా పాలసీలకు బోనసు పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 23

తపాలాశాఖ నిర్వహించే జీవిత భీమా పథకం క్రింద తీసుకొన్న పాలసీలకు ఇచ్చే బోనసు పెంచారు. భీమా దారు మరణానంతరం సొమ్ము చెల్లించే పాలసీలకు ప్రతివెయ్యి రూపాయలు సంవత్సరానికి రూ. 23.00 లు చొప్పున నిర్ణీతకాలం తర్వాత సొమ్ము చెల్లించే పాలసీలకు ప్రతివెయ్యి రూపాయలకు సంవత్సరానికి రూ. 17.00లు చొప్పున బోనసు ఇస్తారు. 1963 ఏప్రిల్ నుంచి 1966 ఏప్రిల్ వరకు ఈ కొత్త రేట్లు చొప్పున బోనసు చెల్లిస్తారు. 1966-67 లో భీమా కాలపరిమితి పూర్తిఅయ్యే పాలసీలకుకూడా ఈ కొత్త రేట్లు వర్తిస్తాయి. ఇదికాక వీరి విషయంలో మరణానంతరం సొమ్ము చెల్లించే పాలసీలకు ప్రతి వెయ్యి రూపాయలకు సంవత్సరానికి రూ. 77.00లు చొప్పున, నిర్ణీతకాల తర్వాత సొమ్ము చెల్లించే పాలసీలకు ప్రతి వెయ్యి రూపాయలకు సంవత్సరానికి రూ.33.00లు చొప్పున ప్రత్యేక బోనసుకూడా ఇస్తారు.

కొత్త పరిశోధనా సంస్థలు నెలకొల్పరాదని సిఫార్సు

న్యూఢిల్లీ, జూలై 23 (పి.టి.ఐ)

తప్పనిసరైతేనే తప్పించి కొత్తగా ప్రాంతీయ పరిశోధనాలయాలనుగాని, అటువంటి ఇతర సంస్థలనుగాని నాలుగవ ప్రణాళికా కాలంలో నెలకొల్పవలదని పైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలి సలహా ఇచ్చినది.

సి. ఎస్. ఐ. ఆర్. కు సంబంధించిన నాలుగవ ప్రణాళికా కార్యక్రమాల పరిశీలనకు గాను డైరెక్టర్ జనరల్ శ్రీ ఆత్మారామ్ అధ్యక్షతన ఏర్పాటైన ప్రత్యేక సంఘం సూచనలపై కమిటీపై విధమైన నిర్ణయాన్ని తైకొన్నది.

సి. ఎస్. ఐ. ఆర్. క్రింద దేశంలో ప్రస్తుతం 30 పరిశోధనాలయాలు, సంస్థలు ఉన్నాయి.

జంట నగరాలలో ట్రంక్‌కాల్ బిల్లులు

హైదరాబాద్, జూలై 23

హైదరాబాద్ టెలిఫోన్ల మండలంలో ఏప్రిల్ 1 నుంచీ జారీ అయిన ట్రంక్ కాల్ బిల్లులలో, ఒక్కొక్క కాల్ చేసిన తేదీ, వసూలు చేసే చార్జీ మాత్రమే ఉదహరించడ మయిందని, అయితే, తంతి తపాలా శాఖవారు ఏప్రిల్ 1కి పూర్వం అమలులో ఉన్న లెక్కతోనే, ట్రంక్ కాల్స్‌కు సంబంధించిన ఏవరాలన్నిటినీ బిల్లుల్లో ఉదహరించాలని నిశ్చయించారని ఈ మండలాధిపతి తెలియచేశారు.

హైదరాబాద్ టెలిఫోన్ల మండలంలో ఆగస్టు 1 నుంచీ జారీ అయ్యే ట్రంక్ కాల్ బిల్లుల్లో, ఒక్కొక్క కాల్ నూ ఏ ఎక్స్‌ఛేంజీకి ఏ నంబర్‌కు చేసినదీ ఆకాల్ ఏ వర్గానికి చెందినదో, ఆ వర్గన కూడా ఇదివరకటి మోస్తరే పొందు పరుస్తారని ఆయన చెప్పారు.

నిపుణులైన పనివారు కావలెను

మా మినర్ బిల్డింగ్ కార్యక్రమానికి తక్కువలోగా చెందు మా నమూనాలకు 15 మంది నిపుణులైన పట్టర్లు, మెషినిస్టులు కావలెను అర్హతలు [illegible] సంవత్సరాల అనుభవంలో పనిచేసి వుండాలి. ఎన్నికైన వారు ఆగస్టు నెల వారంలో పని ప్రారంభించవలెను. ఈ శాశ్వతమైన ఉద్యోగ కాలానికి అక్షరీయమైన వేతనం యివ్వబడును. ప్రస్తుతం వున్న కాలమైన ఉద్యోగాలో తీసుకొనే ఆ కాలపు సర్టిఫికేట్ యోగ్యతలు అందజేయడం కలిగి నిబంధనలకు అంగీకరించి అర్హులు ఇంటర్వ్యూకు వచ్చునప్పుడు వారి పేరు, కావలసిన వేతనం, ఉద్యోగంలోకి రాగలిగే తేదీ మొదలగు పూర్తి వివరాలతో లిఖితపూర్వకమైన దరఖాస్తులు బాక్స్ నెం ఎ.11 ఆంధ్రభూమికి పంపవలెను

వివాహములు, అన్ని శుభకార్యములకు అందమైన "పరెలు" మరియు పసందైన సూటింగులకు

ఫ్యాషన్స్

పార్క్ లేన్, ఫోన్:72258, సికింద్రాబాద్

స్త్రీ పురుషులకు నమ్మకమైన టైలరింగ్

యూనియన్ బ్యాంకులో కేవలం రూ. 5/- లతో సేవింగ్సు అక్కౌంటు తెరవవచ్చు

యూనియన్ బ్యాంకు అడ్రసులు:

సిద్దియాంబర్ బజార్, హైదరాబాద్.

3121, రాష్ట్రపతి మార్గ్, సికింద్రాబాద్-3.

7-1-59/4 & 5, గోదావరి రోడ్, నిజామాబాద్.

తెరవనవసరం లేదుంటానే, మీకు యూనియన్ బ్యాంకు శాఖ ఒకటి మీకు సమీపంలో వసబడుతుంది. తటపటాయించకండి. తలుపు తీసికొని లోపలకు వెళ్ళండి. సేవింగ్సు అక్కౌంటు తెరవండి. వచ్చే వడ్డీతో మీ డబ్బు పెరగడము చూచి ఆశ్చర్యపడతారు. మీ పిల్లలకు కూడా ఇప్పటినుండే పొదుపు చెయ్యడం నేర్పండి. వారి పేరట మైనరు సేవింగ్సు అక్కౌంటు తెరవండి. చెక్కు పద్ధతులు కూడా చేస్తారు.

ఈరోజే రండి

యూనియన్ బ్యాంకు ప్రజలకు సహాయపడును

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: 66/68, అపోలో స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1.

దేశమంతా శాఖలున్నాయి

నక్సల్ బారీ చర్యల వెనుక పాక్-చైనాల ప్రచ్ఛన్న హస్తం

రక్షణ దృష్టితో ఈ సమస్యను పరిశీలించాలని హిందూమహాసభ సూచన

న్యూఢిల్లీ, జూలై 23 (యు.ఎన్.ఐ)

నక్సల్‌బారీ అల్లర్లు చైనాపాకిస్తాన్ ప్రేరిత చర్యలని హిందూ మహాసభ కార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది. నక్సల్‌బారీలోను, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను సాగినదంపిల్లు, దౌర్జన్యాలు కేవలం ఆర్థికదుస్థితి పరిణామాలు కావని చైనా, పాకిస్తాన్ల పథకాలు దేశభద్రతను, ప్రాదేశిక సమగ్రతను విచ్ఛిన్నపరచడానికి ఈ కల్లోలాన్ని సృష్టించారని హిందూమహాసభ ప్రకటించింది. సరిహద్దుప్రాంతాలకు ప్రమాదంవాటిల్లకుండా ప్రజలలో భారతవ్యతిరేకతను రెచ్చగొట్టడం, విదేశజోక్యానికి అనుకూల వాతావరణం కల్పించడం ఈ చర్యల లక్ష్యమనిహిందూమహాసభ తీర్మానంలో పేర్కొన్నది.

మాల్దాగుండి ముస్లింలు తరలివచ్చి, నక్సల్‌బారీ సరిహద్దు ప్రాంతాలలో నివాస మేర్పరచుకోవడం తూర్పు సరిహద్దునుండి జాడిజరిపినప్పుడు హిందూ వన్యజాతుల వారిని తరిమివేయాలన్న ఉద్దేశంతోనే సాగుచున్నదని, ఇది పాకిస్తాన్ పథకమని హిందూమహాసభ వెల్లడి చేసింది.

నక్సల్‌బారీ పరిస్థితిని రక్షణ వ్యూహాన్ని దృష్టిలోపెట్టుకొని పరిశీలించాలని హిందూమహాసభ భారత ప్రభుత్వానికి సూచించింది.

ఈ ప్రాంతంనుండి విదేశ వైద్యులను మిషనరీలను బహిష్కరించాలని హిందూమహాసభ అభ్యర్థించినది.

కాశ్మీర్‌లో 'ఎర్గాట్' ఔషధం ఉత్పత్తి

శ్రీనగర్, జూలై 23 (సి.టి.ఐ)

స్త్రీల రుతు సంబంధమైన వ్యాధులు గర్భశోకానికి సంబంధించిన వ్యాధుల చికిత్సకుఉపయోగించే 'ఎర్గాట్ స్క్లెరోటియా' అనే ఔషధాన్ని భారీ ఎత్తున ఉత్పత్తిచేయడంలో ఇక్కడ ఉన్న ప్రాంతీయశాస్త్ర పరిశోధనాలయం హరు గణనీయమైన ఫలితాలు సాధించారు.

భారత ఔషధీసంస్థ సహకారంతో అక్కడ పరిశోధనలు కొనసాగిస్తున్నారు.

సగరంలో పాల పంపిణీ నిలుపుదల

హైదరాబాద్, జూలై 23

భారీ వర్షాల వలితంగా రవాణా సౌకర్యాలకు అంతరాయమేర్పడుటవల్ల పాలసేకరణ సరిగా జరుగనందున రేపు సాయంత్రం పాలు సరఫరా చేయడం ఉండదని సెంట్రల్ డెయిరీ ప్లాంట్ మేనేజర్ ఆంధ్రసంస్థానంలోని పాల వినియోగదారులకు తెలియచేస్తూ ఒక ప్రకటన చేశారు.

ఇస్రాయిలియాపై ఇజ్రాయెల్ దాడిలో 300 మంది మరణం

సూయజ్ కంపెనీప్రతినిధి కథనం

పైరో, జూలై 23 (ప.ఎఫ్.ఐ)

జూలై 14న ఇస్రాయిలియా సరిహద్దు జిల్లాయెత్ దాడి చేసినప్పుడు 300 మంది మరణించారని, 100 మంది గాయపడ్డారని, 180 ఇళ్లు నేలమట్టాయనని, సూయజ్‌కంపెనీ ప్రతినిధి చెప్పారు.

జలుబులు, ఫ్లూఆ ?

2 అనాసిన్ చప్పున తగ్గిస్తుంది



జలుబులు మీకు బాలశత్రువులగిలించవచ్చు. ముక్కుమంది ఒకటే వీరుకారుతుంటుంది. తుమ్మరామీద తుమ్మలు వస్తాయి. మీ శరీరమంతా నొప్పులతో నలుగుతుంటుంది. మీరు దేనిమీద ధ్యానం నిలుపలేకపోవచ్చు. వెంటనే 2 అనాసిన్ తీసుకోండి. ఎంత వేగంగా, 4-విధాలుగ అవి పని చేస్తాయో చూడండి.

1. అనాసిన్ జలుబులు, ఫ్లూవల్ల కలుగు కష్టము నివారిస్తుంది—చప్పున
2. అనాసిన్ అలసటను తీసివేస్తుంది—చప్పున
3. అనాసిన్ ఉదాసీనతను పారదోలుతుంది-చప్పున
4. అనాసిన్ నరాలబిగువును వదలిస్తుంది-చప్పున

ఇందుకు కారణం, డాక్టరిచ్చిన ప్రిస్క్రిప్షనులలో అనాసిన్‌లో ఔషధాలు కలిసి ఉన్నాయి. భారతదేశంలో ఇతర బాధోపశమనకారులకన్నా అనాసిన్‌నే ప్రజలు ఎక్కువ వాడుతున్నారంటే అందులో ఆశ్చర్యపడవలసింది యేమిలేదు.

ఈసారి జలుబు చేసినవెంటనే అనాసిన్ తీసుకోండి. అనాసిన్ తలనొప్పి, పంటినొప్పి ఒళ్లనొప్పులుమంది కూడా నివారణనిస్తుంది. అనాసిన్ దగ్గర ఉంచుకోండి.

అనాసిన్ కావాలని పట్టుపట్టండి.

అనాసిన్

చాలా మంచిది ఎందుకంటే అది 4 విధాలుగ పనిచేస్తుంది

Regd. user GEOFFREY MANNERS & CO. LTD.



కలలు కనవద్దు ఇది ఆరెంజ్ క్రీమ్

నిజంగా ఇది సాతేవారి ఆరెంజ్ క్రీమ్ బిస్కత్తు. దీని కమ్మని వాసన, రుచిని మీ రెప్పుడూ కలవరించేవారు. ఇప్పుడు ఇవి పొట్లాలలో లభ్యమౌతున్నవి. నేడే దీనిని కొనండి. మీ కుటుంబంలోని వారందరూ ఎంతగానో ఆనందిస్తారు.

సాతే బిస్కట్ & ఛాకొలెట్ కం., లి., పూనా-2.

సాతే

బిస్కత్తులు

పొట్టం అయిపోయేవరకు తినకుండా ఆగలేరు

నేడే చూడండి నేడే చూడండి

నోబుల్ టాకీస్ - మల్లేపల్లి, హైద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

తిలోత్తమ మర్యాద రామన్న

సెలెక్ట్ టాకీస్ - బోలారం

రోజూ 3 ఆటలు; 2-30. 6-00, 9-30

నేడే చూడండి నేడే చూడండి

పద్మశ్రీ వారి

సమంజసం

నిర్మాత: పి. పుల్లయ్య

నిర్మాత: వి. వెంకటేశ్వర్లు

అలంకార్ - సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30

నేడేచూడండి! నేడే చూడండి!

తిరుమలపిక్చర్సువారి

* వీరప్రతిజ్ఞ *

వీరప్రతిజ్ఞ

తా॥ కె. ఆర్. విజయ, రాజశ్రీ, ఆనందన్, నాగేశ్ వగైరా

నవీన పర్యాయం

సాగర్ సుభాష్ శేష్‌మహల్

హైద్రాబాద్ ముషీరాబాద్ ఎమిర్ కేటు

రోజూ 3 ఆటలు 2_30 6_00 9_30

ఎరియు హనుమాన్ టాకీస్ - [illegible]

ఉత్తర్వుల మేరకు

Printed by K. R. Parabhuram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press at Secunderabad. Managing Editor & Publisher [illegible] Editor: Gora Sastry.

అరబ్ రిపబ్లిక్‌కు మందులు కానుక

న్యూఢిల్లీ, జూలై 23

సమైక్య అరబ్ రిపబ్లిక్ అభ్యర్థన అనుసరించి మందులు. శస్త్ర చికిత్సకు ఉపయోగించే సాధనాలు, సరికరాలను యు. ఏ. ఆర్.కు కానుకగా యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎయిర్ ఇండియా మీద వీటిని ఉచితంగా చేరవేస్తారు. సమైక్య అరబ్ రిపబ్లిక్‌లో సహాయ కార్యకలాపాలకు ఇవి వెంటనే అవసరమై ఉన్నాయి.

లీషావ్‌చీ తొలగింపు యత్నం విఫలం

నవచైనా వార్తాసంస్థ ఒప్పుకోలు

హాంగ్ కాంగ్, జూలై 23 ఎ.ఎఫ్.పి

లీషావ్‌చీని పదవీ భ్రష్టుని చేయడం ఇంకా పూర్తికాలేదని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

పెట్టుబడిదారీ మార్గాన్ని అనుసరిస్తున్న కొద్దిమంది ఇంకా అధికారాన్ని చేజిక్కించుకొని ఉన్నారని, ప్రజలలో కూడా వారికి పలుకుబడి ఉన్నదని నవచైనా వార్తాసంస్థ అంగీకరించింది.

"చైనా కృషిచేస్తూ తయారైన లీషావ్‌చీనిగూర్చి కోట్లాది జనంలో భారీ ఎత్తున ప్రచారం సాగించవలసి ఉన్నదని ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

నవంబరు ఒకటి నుండి ఆకాశవాణి ద్వారా వ్యాపార ప్రకటనలు

న్యూఢిల్లీ జూలై 23(యు.ఎన్.ఐ)

లోగడ నిర్ణయించినట్టు వచ్చేనెల 15వ తేదీనుండి కాక నవంబరు ఒకటవ తేదీ నుండి ఆకాశవాణి కేంద్రాల ద్వారా వ్యాపార ప్రకటనలు ప్రసార మవుతాయి.

వార్తాపత్రికల ప్రచురణకర్తల ప్రతినిధులు కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ కె. కె. షా నిన్న ఇక్కడ సమావేశమై పై విధంగా అంగీకారానికి వచ్చారు.

వ్యాపార ప్రకటనల ప్రసార కార్యక్రమ నిర్వహణా మండలిలో ఐ. ఎన్. ఎస్. తరపున జర్దారీకి. భారతీయ భాషలలో వెలువడే వార్తా పత్రికల సంఘం తరపున ఒకరికి ప్రాతినిధ్యం కల్పించాలనికూడా నిన్నటి సమావేశంలో అంగీకారం కుదిరింది.

ఆకాశవాణిలో వ్యాపార ప్రకటనల ప్రసారావకాశాలు కల్పించవలసిన ఆవశ్యకతనుగురించి శ్రీ షా పూర్తిగా వివరించారు. ప్రభుత్వవైఖరిని ఆయన సమర్థించారు.

అయితే ఈ ప్రసార కార్యక్రమాల నిర్వహణను కేవలం ప్రయోగాత్మక ప్రాతిపదికపైనే అమలు పరుస్తున్నామనీ, అదికూడా ఒక్క బొంబాయి కేంద్రంనుండి మాత్రమేననీ ఆయన చెప్పారు. వార్తాపత్రికల ప్రచురణకర్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలు సరియైనవో కావో ఆ అనుభవం ద్వారా నిర్ణయించవచ్చని మంత్రి చెప్పారు.

అరబ్ రిపబ్లిక్‌తో దృఢతరమైన స్నేహ సంబంధాలు

నాసర్‌కు సందేశంలో ప్రధాని ఇందిర ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూలై 23

సమైక్య అరబ్ రిపబ్లిక్ జాతీయ దినోత్సవ సందర్భంగా శ్రీ అబ్దుల్ గమాల్ నాసర్‌కు సందేశం పంపుతూ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రజలు శ్రీ నాసర్ నాయకత్వంకింద శాంతి, సౌభాగ్యం సాధనలో దృఢవిశ్వాసంతో పురోగమించగలరనుటలో తనకు పూర్తి నమ్మకముందని తెలియచేశారు.

"సమైక్య అరబ్ రిపబ్లిక్ జాతీయ దినోత్సవ సందర్భంగా ఆ ప్రభుత్వానికీ, ప్రజలకూ భారత ప్రభుత్వంలోని నా సహచరులు నేనూ హార్దిక శుభాకాంక్షలు అందచేయ కోరుతున్నాము.

"ప్రస్తుతం ఎదురౌతున్న కష్టాల నుంచి బయటపడి సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రజలు మీ నాయకత్వం కింద శాంతి, సౌభాగ్యాల సాధనలో దృఢ విశ్వాసంతో పురోగమించగలరని నాకు పూర్తి నమ్మకముంది. మన ఉభయ దేశాల మధ్య స్నేహ సామరస్యాలు దినదినాభివృద్ధి చెందగలవని మా విశ్వాసం" అని శ్రీమతి గాంధీ తన సందేశంలో పేర్కొన్నారు.

టోక్యోలో ఆసియా వార్తా సంస్థల మండలి సమావేశం

టోక్యో, జూలై 23 (రాయిటర్-పి. టి. ఐ)

ఆసియాలోని వార్తా సంస్థల మండలి ద్వితీయ వార్షిక సమావేశం రేపటి నుండి మూడు రోజులపాటు టోక్యోలో జరుగుతుంది.

ఆసియా దేశాలకు చెందినపదికొండు వార్తాసంస్థలుఈసమావేశంలోపాల్గొంటున్నాయి. పూర్తి సభ్యత్వం గలఎనిమిది సంస్థలు మూడు సహకార సంస్థలు పాల్గొంటున్నాయి. ఒక యునెస్కో ప్రతినిధి కూడ పాల్గొంటున్నారు.

1961 డిసెంబరులో ఆసియా లో వార్తా సంస్థలను అభివృద్ధిపరచేటందుకై యునెస్కో ఆధ్వర్యంలో బాంగ్ కాక్ లో జరిగిన సమావేశంలో ఈ మండలి స్థాపించారు.

వార్తలు, ఫీచర్లు ఫొటోలను ఇచ్చి పుచ్చుకొనడం ద్వారా వార్తా సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించేటందుకై ఈ సమావేశంలో చర్చలు జరుపుతారు.

"మృత్యు హేల" తెలుగు నాటిక ప్రసారం

హైదరాబాద్, జూలై 23

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం జూలై 24 సోమవారంనాడు రాత్రి 9 గంటల 30నిమిషాలకు "మృత్యుహేల" అన్న తెలుగు నాటికను ప్రసారం చేస్తుంది. శ్రీ ప్రఖ్యాత శ్రీరామమూర్తి తనాటికను రచించారు. శ్రీ సంగూరి నికల్ దీన్ని సమర్పిస్తారు. కడప, విశాఖపట్టణం, విజయవాడ, మద్రాసు కేంద్రాలుకూడా దీన్ని రికార్డు చేస్తాయి.

దక్కన్‌లో ప్రచారంలోవున్న పెండ్లి పాటలు

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం జూలై 24 సోమవారంనాడు మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు స్త్రీల కార్యక్రమంలో "బసా కోస్ కేలియే" (ఉర్దూ) దక్కన్‌లో ప్రచారంలో ఉన్న పెండ్లి పాటలను ప్రసారం చేస్తుంది.

ఈ కార్యక్రమాన్ని 283 మీటర్ల మీద (1060 కిలో సైకిల్స్) వినవచ్చును. శ్రీ మోనాలీ జహాన్ అనే బృందం పాటలు పాడుతారు.

రసతరంగం

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం, ప్రతి నెల చివరి సోమవారం నాడు రసతరంగం అనే పేరిట, కొత్తగా ఒక కార్యక్రమాన్ని ప్రసారం చేయబోతున్నది.

సంగీతానికి, సంగీత శాస్త్రానికి సంబంధించిన విషయాలు: చర్చ రూపేణానో, సోదాహరణ ప్రసంగంగానో, రూపకంగానో, ఈ కార్యక్రమం పరంపరలో ప్రసారమవుతాయి.

పి టి లో మొదటి కార్యక్రమం, జూలై 24 సోమవారం రాత్రి 7-45కు హైదరాబాద్ ఎ మీటర్లపైన ప్రసారమవుతుంది. ప్రాచీన కాలంలో సంగీతం అన్న అంశం గురించి, శ్రీ పాలగుమ్మి విశ్వనాథం, దూరాన్నుంచి సమర్పించే రూపకం ఆదరణ వినవచ్చు.

(మామూలు ఆటల్లో)

అంజలి పిక్చర్స్

సువర్ణసుందరి

నాగేశ్వరరావు, అంజలి

ప్రభాత్ - హైద్రాబాద్

రోజూ 3ఆటలు: 2-30; 6-00, 9-30

31వ వారం

అమర్ - దిల్కుఖనగూడ (సికింద్రాబాద్)

నేడు 2 ఆటలు: 6-00, 9-30

ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

8 వ సంయుక్త వారం!

సనంత దాన్

బహూ బేగమ్

(ఈస్ట్‌మన్ కలర్)

మీనాకుమారి, అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, లలితాపావర్, హెలెన్, జానీవాకర్

దర్శకత్వం: ఎమ్. సాదిక్ సంగీతం: రోషన్

జమరుద్ చిత్రాణి

హైద్రాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-15, 6-15, 9-30

పిక్చర్ ప్యాలెస్

నిజామాబాద్

-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

14 వ సంయుక్త వారం

దేవీశర్మా

"గునాహ్ కా దేవత"

(ఈస్ట్‌మన్ కలర్)

రాజశ్రీ, జితేంద్ర, మహమూద్, జీవన్

సంగీతం: శంకర్ - జైకిషన్

రాయల్

హైదరాబాదు

ప్యారడైజ్ - సికింద్రాబాదు

4 రోజులు మాత్రమే

రోజూ 3 ఆటలు: 2-15 6-15 9-30

స్టేట్ హమీద్

పారిగుంటపల్లి నాందేడ్

-జగన్ పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం!

గౌరీ ప్రొడక్షన్స్ సమర్పించు

దేవుని గెలిచిన మానవుడు

దర్శకత్వం: హెచ్. కృష్ణమూర్తి సంగీతం: రాజన్-నాగేంద్ర

తా॥ కాంతారావు, రాజనాల, మిక్కిలినేని, చలం, హలశ్రీ, గీతాంజలి, విజయలలిత, సరస్వతి

దీపక్ హైదరాబాద్ అంజలి సికింద్రాబాద్ సరోజ్ వరంగల్

రోజు 3 ఆటలు: 2_30. 6_00. 9_30

మహాంకాళిజాతర సందర్భంగా సికింద్రాబాద్ అంజలిలో నేడు మాత్రమే 4 ఆటలు: 12_45, 3_15. 6_30, 9_30

-పూర్ణా రిలీజ్-

నేడే చూడండి నేడే చూడండి

నందనా ఫిలింస్



దిల్‌షాద్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3_15, 6_30, 9_30

శ్రీదుర్గాకళామందిర్ - వరంగల్

శ్రీ ఫిలిమ్స్

నేడే చూడండి నేడే చూడండి



శేఖర్ ఫిలిమ్స్‌వారి

భీమావిజయం

డైరెక్షన్...సి. పుల్లయ్య నిర్మాతలు...సోమశేఖర్, రాధాకృష్ణ

నవ్య దత్త ఫిలిమ్స్

ఒకే పర్యాయం

కమల్-రీగల్ హైద్రాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2_30, 6_00 9_30

మరియు

రామా వరంగల్ సుందర్ ఖమ్మం మెయిన్ అశోక్ నిజామాబాద్

-నవ్య దత్త రిలీజ్

7వ సంయుక్తవారం

మహాత్మ్య చారిత్రక చిత్రం

"శ్రీకృష్ణ మహిమ"

అప్పర రాజేశ్వర్ రాయ్

హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్

రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30

-[illegible]

ఆకాశవాణి — మంగళవారం 25-7-1967

హైదరాబాద్-ఎ

405.4 మీ [740 కిలో సై.]
[89.42 మీ [3355 కిలో సై.]
ఉ॥ 6.00 నుండి 7-45 వరకు
[49.02 మీ [6120 కిలో సై.]
ఉ॥ 8-00 నుండి 9-00 వరకు
[42.02 మీ [7140 కిలో సై.]
మ॥ 1-45 నుండి 2-30 వరకు
[62.50 మీ [4800 కిలో సై.]
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు]

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని (విజయవాడనుండి రికార్డు) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వలె 7-45 సుగం సంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడవలె 9-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడ నుండి రికార్డు) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సాంకేతిక ప్రకటనలు 5-35 విజయవాడవలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ, (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 రేడియో వార్తావాహిని 7-45 కళ్యాణ్ అపార పదార్థాలు 7-55 విరామ సంగీతం 8-00 మీరు కోరినపాటలు 8-40 వాద్య సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15ఢిల్లీ నుండి రికార్డు 9-30 విజయవాడ వలె 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ (900 కిలో సై)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలో సై)

మ॥2-00 జి. ఎస్. దంతాలే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 స్త్రీల కార్యక్రమము హిందీ3-00ప్రసార సమాప్తి.

సా॥ 8-00మరాఠీ శ్రోతలకు 8-30 జి.ఎస్.దంతాలేఉర్దూలో 9-15 ఉర్దూలో వార్తలు 9-30ఉర్దూలోవార్తలు10-00 జనగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని ముకుందమాల 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి (హైదరాబాద్ నుండి రికార్డు) 6-50 బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15ఎస్సి ఫానుమతి గాత్రం 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఎ. రామస్వామి: వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రికార్డు) 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ కాదు నుండి రికార్డు) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 చిత్ర తరంగిణి ఫీల్మ్ సంగీతం 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం, 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ప్రకటింపబడు ను. 6-30 సంత సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగు పాట (హైదరాబాద్ నుండి రికార్డు) 7-30 రేడియో వార్తావాహిని హైదరాబాద్ నుండి రికార్డు) 7-45 చిత్రతరంగిని ఫిల్మ్ సంగీతం 8-00ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-15 జీవితం నేర్పిన పాఠాలు; 8-40 హ్రీజేశిత్ సుగం సంగీత్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రికార్డు 9-30 బృహన్నల విజయం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

అంజలి

మహాంకాళి జాతర ప్రత్యేక కార్యక్రమం

నేడు ఉదయం 10_00 గంటలకు

అనిలు చిత్రం 10.00 గంటలకు ప్రారంభం

రాముడు-భీముడు

ఎన్. టి. రామారావు జమున, ఎల్. విజయలక్ష్మి, ఎస్. వి. రంగారావు

రేట్లు; రు. 0_50, 1.00, 1.40, 1.80

రేపటి నుంచి ఉదయం 10-30కు.